జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




కృష్ణ శనివారం 29 ఆగస్టు 2026 సంపుటి : 01 సంచిక :226 పేజీలు : 12 వెల : 3/- PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## పచ్చదనాన్ని పెంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం



- గ్రీన్ బోర్డ్ ఛైర్మన్ నాగబాబు
- మంగళగిరిలోని అటవీ శాఖ కార్యాలయంలో గ్రీన్ బోర్డు ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాగబాబు
- ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన నాగబాబు దంపతులు
- రాష్ట్రంలో 29 శాతం గ్రీనరీ ఉంది, దానిని 2047 నాటికి 50 శాతానికి పెంచేందుకు కృషి చేస్తా

**అమరావతి**

రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని గ్రీన్ బోర్డ్ ఛైర్మన్, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు చెప్పారు. మంగళగిరిలోని అటవీ శాఖ కార్యాలయంలో గ్రీన్ బోర్డు ఛైర్మన్‌గా నాగబాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో 29 శాతం గ్రీనరీ ఉందని, దానిని 2047 నాటికి 50 శాతానికి పెంచేందుకు కృషి చేస్తానన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రీన్ బోర్డ్ ఛైర్మన్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు - మిగతా3లో




## శాంతియుత పరిష్కారానికి ఇరుదేశాలు అంగీకారం

- భారత్-చైనా సరిహద్దు వివాదం
- సరిహద్దు ఒప్పందంపై భారత్-చైనా చర్చలు
- త్వరలోనే సానుకూల ఫలితాలు- భారతవిదేశాంగ శాఖ వెల్లడి
- సరిహద్దులను గుర్తించే ప్రక్రియలో వీలైనంత త్వరగా మంచి ఫలితాలు సాధించాలని ఇరుదేశాలు నిర్ణయించాయి

### డబ్బుతో గెలవాలని చూసేవారికి

# ఓటమి తప్పదు

- టీడీపీ శిక్షణా తరగతుల ట్రైనర్స్‌తో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు
- 'గొడ్డలి పార్టీ' దుష్ప్రచారాన్ని కార్యకర్తలే తిప్పికొట్టాలని పిలుపు
- రాష్ట్రంలో గత ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందన్న సీఎం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా పనిచేయాలని దిశానిర్దేశం
- పదవులు తీసుకుని పనిచేయని వారిని తప్పిస్తామని హెచ్చరిక



**అమరావతి**

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పార్టీ శిక్షణా తరగతుల ట్రైనర్స్‌తో సమావేశమై వారికి ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. అనంతరం యూనిట్ ఇంఛార్జ్‌లతో 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో పాల్గొని పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికలు వస్తున్నాయని, పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా పార్టీ ముందుకు సాగుతోందంటే కార్యకర్తల బలమే కారణమని చంద్రబాబు ప్రశంసించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విజయదుందుభి మోగించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు కూటమి నేతలు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని, కూటమి అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. ప్రజలతో సత్సంబంధాలు ఉన్నవారే ఎన్నికల్లో గెలుస్తారని, డబ్బుతో గెలవాలని చూసేవారికి ఓటమి తప్పదని హితవు పలికారు. - మిగతా3లో



## నేపాల్‌లో 579 మంది మృతి

- కిలో మీటర్ల దూరం కొట్టుకువచ్చిన మృతదేహాలు
- 1924 మంది గల్లంతు
- రసువా జిల్లాలో కొన్ని అడుగుల ఎత్తున మొదలైన వరద, బురద ప్రవాహం
- దిగువకు ప్రవహించి పలు జిల్లాల్లో బీభత్సం
- పలు భవనాలు పేకమేడల్లా కూలిపోయాయి
- వాహనాలు కాగితపు పడవల్లా కొట్టుకుపోయాయి
- టిబెట్‌లోనూ వరద భారీ విధ్వంసం సృష్టించింది. భవనాలకు భవనాలే నేలమట్టమయ్యాయి.

## చైనాలో భూకంపం



- రిక్టర్‌స్కేల్‌పై 5.1 తీవ్రతతో నమోదు
- నేపాల్‌లో మరో హెచ్చరిక జారీ
- చైనాలోని సిచూవాన్ ప్రావిన్స్‌లో భూకంపం
- భూమికి 13 కి.మీ. లోతులో ప్రకంపనలు
- వరద ప్రవాహం పెరిగే అవకాశం
- రెస్క్యూ టీమ్‌ను వెనక్కి రప్పిస్తున్న అధికారులు

### వైఎస్ఆర్‌సీపీ నేతల

# మాస్టర్ ప్లాన్లు

## సహాయక చర్యలకు అత్యంత ప్రాధాన్యత

- నెల జీతం విరాళంగా ఇచ్చిన నేపాల్ మంత్రులు
- నేపాల్‌లో వరద సహాయక చర్యలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సమీక్ష
- నేపాల్ వరదల బాధితులను ఆదుకునేందుకు ప్రధాని, మంత్రుల కీలక నిర్ణయం



- తమ వారసులను పూర్తిస్థాయి రాజకీయల్లోకి రంగప్రవేశం చేయించి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే వీరి అసలు ఎజెండా
- ఇప్పుడు బొత్స దృష్టి తర్వాతి తరంపై పడిందనే ప్రచారం గట్టిగా సాగుతోంది
- తన కుమార్తెను వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలోకి దించి, విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ పీఠంపై కూర్చోబెట్టాలని బొత్స సత్యనారాయణ వ్యూహాత్మకంగా అడుగులు

**విశాఖపట్టణం**

ఉత్తరాంధ్ర రాజకీయం ఎప్పుడూ కుల సమీకరణాలు, బలమైన కుటుంబాల ఆధిక్యత చుట్టూనే తిరుగుతుంటుంది. ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అత్యంత కీలక పాత్ర పోషించిన సీనియర్ నేతలు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణదాస్ వంటి దిగ్గజాలు ప్రస్తుతం ఒకే రకమైన రాజకీయ ప్రాధాన్యతతో అడుగులు వేస్తున్నారు. రాష్ట్రంలో పార్టీ ప్రతిపక్షంలో ఉన్న తరుణంలో.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను వేదికగా చేసుకుని, తమ వారసులను పూర్తిస్థాయి రాజకీయల్లోకి రంగప్రవేశం చేయించి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే వీరి అసలు ఎజెండాగా కనిపిస్తోందనే విశ్లేషణలు ఊపందుకున్నాయి. విజయనగరం జిల్లాలో బొత్స కుటుంబానిది దశాబ్దాల రాజకీయ ప్రస్థానం. బొత్స సత్యనారాయణ భార్య, సోదరులు ఇప్పటికే ప్రజాప్రతినిధులుగా పనిచేసిన అనుభవం ఉంది. అయితే, ఇప్పుడు బొత్స దృష్టి తర్వాతి తరంపై పడిందనే ప్రచారం గట్టిగా సాగుతోంది. తన కుమార్తెను వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలోకి దించి, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ పీఠంపై కూర్చోబెట్టాలని బొత్స సత్యనారాయణ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు పార్టీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. - మిగతా3లో

## 24 గంటలు తాగునీటి సరఫరా



- ఒంగోలుకు 24 గంటలపాటు తాగునీటి సరఫరా దిశగా కీలక అడుగులు
- రంగరాయుడుచెరువు వద్ద తాగునీటి ప్రాజెక్టు పనులు ప్రారంభించిన లోకేశ్
- 51,340 హౌస్ సర్వీస్ కనెక్షన్లతో ప్రతి ఇంటికీ తాగునీరు ఇచ్చేలా ప్రణాళిక
- ఒంగోలు రాజసం ఉట్టిపడేలా ఒంగోలు గిత్త విగ్రహావిష్కరణ
- ఒంగోలు మున్సిపాలిటీ 150 ఏళ్ల వేడుకల్లో మంత్రి లోకేశ్

**హైదరాబాద్**

ఒంగోలు మున్సిపాలిటీ ఏర్పడి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నగరంతో ప్రత్యేక అనుబంధం ఉన్న 20 మంది ప్రముఖుల విగ్రహాలను మంత్రి లోకేశ్ ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గంలోని రంగరాయుడు చెరువులో అమృత్ 2.0 పథకం కింద తాగునీటి ప్రాజెక్టును మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. ఒంగోలు నగర ప్రజలకు 24 గంటలు తాగునీటిని అందించే దిశగా 424.42 కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టింది. ప్రాజెక్టులో భాగంగా ఒంగోలు నగరంలోని మొత్తం 35 డిస్ట్రిబ్యూషన్ జోన్లను రీ-జోనింగ్ చేసి, 605.30 - మిగతా3లో

# ఎంపీ గ్రాంట్ ద్వారా సీహెచ్‌సీ చింతూరుకు నూతన అంబులెన్స్

**నేటి నుంచి ప్రజలకు అత్యవసర వైద్య సేవలు**

**చింతూరు ఆగస్టు 28 ప్రజాజ్యోతి** చింతూరు డివిజన్ పరిధిలోని ప్రజలకు మెరుగైన అత్యవసర వైద్య సేవలు అందించేందుకు మరో కీలక ముందడుగు పడింది. అరకు పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి తనూజారాణి ఎంపీ గ్రాంట్ ద్వారా చింతూరు ఆసుపత్రికి నూతన అంబులెన్స్‌ను సమకూర్చారు. ఈ అంబులెన్స్ సేవలు నేటి నుంచి ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. ఈ సందర్భంగా చింతూరు ప్రాజెక్ట్ ఆఫీసర్ శుభం నోఖ్వాల్, మాట్లాడుతూ, చింతూరు డివిజన్ భౌగోళికంగా విస్తృతంగా ఉండటంతో పాటు అధిక సంఖ్యలో మారుమూల గిరిజన ప్రాంతాలు ఉన్నందున అత్యవసర సమయాల్లో రోగులను త్వరితగతిన ఆసుపత్రులకు తరలించేందుకు అంబులెన్స్ సేవలు ఎంతో కీలకమని తెలిపారు. ఈ అంబులెన్స్ సేవలు ముఖ్యంగా అత్యవసర వైద్య పరిస్థితుల్లో ఉన్న రోగులు, గర్భిణీలు, ప్రమాద బాధితులు, వృద్ధులు మరియు మారుమూల ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. అంబులెన్స్‌ను ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంచేందుకు ఐటీడీఏ చింతూరు తరఫున ప్రత్యేకంగా డ్రైవర్‌ను నియమించడం జరిగిందని తెలిపారు. అంబులెన్స్ నిర్వహణ, వినియోగం మరియు సేవలను సమర్థవంతంగా అందించేందుకు సంబంధిత వైద్య సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చింతూరు డివిజన్‌లో అత్యవసర వైద్య సేవలను మరింత వేగంగా, సమర్థవంతంగా అందించడంలో ఈ నూతన అంబులెన్స్ కీలకపాత్ర పోషిస్తుందని ప్రాజెక్ట్ ఆఫీసర్ తెలిపారు. ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాల నుంచి అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులను సమీపంలోని వైద్య కేంద్రాలకు, అవసరమైన సందర్భాల్లో ఉన్నత స్థాయి ఆసుపత్రులకు సకాలంలో తరలించేందుకు ఈ సేవలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రజల ప్రాణ రక్షణకు, అత్యవసర వైద్య సేవలకు ఈ అంబులెన్స్‌ను పూర్తిస్థాయిలో




సద్వినియోగం చేసుకోవాలని చింతూరు డివిజన్ ప్రజలకు ప్రాజెక్ట్ ఆఫీసర్ విజ్ఞప్తి చేశారు.

# చైనాలో భూకంపం

చైనాలోని సిచువాన్‌లో 5.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. దీంతో పొరుగున ఉన్న నేపాల్‌కు శుక్రవారం మరో వరద హెచ్చరిక జారీ అయింది. భూకంప దాటికి చైనా, నేపాల్ సరిహద్దు ప్రాంతంలో ఉన్న ఆనకట్ట తెగిపోయిందని పోలీసులు భావిస్తున్నారు. అలాగే, ఎగువ నుంచి వస్తున్న భారీ నీటి ప్రవాహం నది నీటిమట్టం పెరిగే ప్రమాదం ఉన్నందున, నేపాల్‌లోని ప్రభావిత ప్రాంతమైన త్రిశూలి ప్రాంతాన్ని మరోసారి ఖాళీ చేయిస్తున్నట్లు నేపాల్ పోలీసులు తెలిపారు. బీజింగ్ కాలమానం ప్రకారం మధ్యాహ్నం సంభవించిన ఈ భూకంపం భూమికి 13 కి.మీ. లోతులో సంభవించినట్లు తెలుస్తోంది. పైనుంచి బురదతో కూడిన నీటి ప్రవాహం వేగంగా వస్తుండటంతో, నేపాల్‌లోని త్రిశూలి పరివాహక ప్రాంతాన్ని అధికారులు తక్షణమే ఖాళీ చేయాలని ఆదేశించారు. రెస్క్యూ ఆపరేషన్లలో పాల్గొంటున్న సైన్యం, భద్రతా సిబ్బంది, స్థానిక ప్రజలు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని నేపాల్ పోలీసులు 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. కాగా, చైనాలోని సిచువాన్ ప్రావిన్స్‌లోని లాంగ్‌చాంగ్ నగరాన్ని భూకంపం కుదిపేసిందని చైనా భూకంప నెట్‌వర్క్ సెంటర్ తెలిపినట్లు నివేదించింది.

మరోవైపు, నేపాల్‌లో వరద వల్ల నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉందని స్థానిక పోలీసులు తెలిపారు. కాబట్టి సహాయక చర్యల్లో పాల్గొన్న వాహనాలను వెనక్కి తిరిగివస్తున్నాయని చెప్పారు. నేపాల్?కు మరో తీవ్రమైన వరద ముప్పు పొంచి ఉందని అన్నారు. పైనుంచి వస్తున్న భారీ నీటి ప్రవాహం వల్ల నేపాల్‌లోని త్రిశూలి ప్రాంతంలో ప్రజలను మరోసారి సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు వెల్లడించారు. అలాగే, నేపాల్- చైనా సరిహద్దు సమీపంలో భోటే కోషి నది దిగువన ఉన్న ప్రాంతాలకు వరద ముప్పు పొంచి ఉందని నేపాల్ జలవిజ్ఞాన, వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆ సరస్సులో సుమారు 20 లక్షల క్యూబిక్ మీటర్ల నీరు చేరిందని, రానున్న మూడు రోజుల్లో మరో 30 లక్షల క్యూబిక్ మీటర్ల నీరు అందులోకి చేరే అవకాశం ఉందని తెలిపింది. దీంతో ఆనకట్ట తెగిపోయే ప్రమాదం ఉందని చైనా అధికారులు నేపాల్‌కు తెలియజేశారు.

**ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ చర్యల్లో పాల్గొన్న భద్రతా దళాలు**



మరోవైపు, భౌగోళిక సవాళ్లు ఉన్నప్పటికీ నేపాల్ సైన్యం సహాయక చర్యలను కొనసాగిస్తోందని ప్రతిపక్ష నాయకుడు భీష్మరాజ్ పేర్కొన్నారు. త్రిశూలిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. "సైన్యం, హెలికాప్టర్ బృందం సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలి. ఈ ఆపరేషన్‌లో రెండు సైనిక హెలికాప్టర్‌లతో పాటు, ఇతర ప్రైవేటు రంగానికి చెందిన మరికొన్నింటిని రంగంలోకి దించారు. అందుబాటులో ఉన్న ప్రతి వనరునూ వినియోగించుకోవాలి" అని ఆయన పేర్కొన్నారు. సహాయక చర్యల్లో పాల్గొన్న ఓ అధికారి మీడియాతో మాట్లాడారు. తాము కాఠ్మండు నుంచి వచ్చామని, ప్రస్తుత పరిస్థితిని విశ్లేషిస్తున్నామని తెలిపారు. స్థానిక ప్రభుత్వం, నేపాల్ ప్రభుత్వం రెండూ కలిసి శిథిలాలను తొలగించే పనిలో నిమగ్నమై ఉందని పేర్కొన్నారు.

**పెరుగుతున్న మృతుల సంఖ్య**

నేపాల్‌లోని రసువా జిల్లాలో సంభవించిన వినాశకరమైన ఆకస్మిక వరదల కారణంగా మృతుల సంఖ్య శుక్రవారం నాటికి 469కి చేరినట్లు అధికార వర్గాలు తెలిపాయి. సుమారు 1,545 మంది గాయపడ్డారని నేపాల్ పోలీసులు తెలిపారు. అత్యధికంగా చిత్వాన్ జిల్లాలో 178 మృతదేహాలు లభ్యమయ్యాయని, ఆ తర్వాత ఎన్‌పీ ఈస్ట్‌లో 110, గోర్ఖాలో 44, నువాకోట్‌లో 37, ధాడింగ్‌లో 33, తనాహున్‌లో 28, ఎన్‌పీ వెస్ట్‌లో 27, రసువాలో 12 మృతదేహాలు దొరికాయని చెప్పారు. వరద బురదలో చిక్కుకుపోయిన తర్వాత బయటపడిన అనుభవాన్ని గుర్తుచేసుకుంటూ, ఒక స్థానికుడు ఇలా అన్నారు. "మేం చాలా బురదలో చిక్కుకుపోయాము. మా ఇళ్లు, దుకాణాలు, సామాన్లను అన్నింటిని కోల్పోయాం. మేం మా పనుల్లో నిమగ్నమై ఉన్న సమయంలో మొదట భూమి కదలడం గమనించాం. కానీ, అది సాధారణమేనని భావించాం. కానీ త్రిశూలి, ధోబీ వాగుల నుంచి నీరు 50 అడుగుల ఎత్తున ఉప్పొంగడం చూసి తీవ్ర భయాందోళనకు గురయ్యాం. అందులో పడి చాలా మంది కొట్టుకుపోయారు. త్రిశూలి మార్కెట్ ప్రాంతంలో ఒక్క మనిషి కూడా మిగల్లేదు. మేము ఎలాగోలా తప్పించుకోగలిగాము" అని ఆందోళన వ్యక్తం చేశారు.

# శాంతియుత పరిష్కారానికి ఇరుదేశాలు అంగీకారం

భారత్, చైనా మధ్య జరుగుతున్న సరిహద్దు చర్చలు(ఎర్లీ హార్వెస్ట్) గురించి భారత విదేశాంగ శాఖ (ఎంఈఏ) అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శుక్రవారం కీలక విషయాలు వెల్లడించారు. ఈ చర్చల ద్వారా ఇరుదేశాలు సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా, ఇరుపక్షాలకు ఆమోద యోగ్యమైన, సహేతుకమైన, న్యాయమైన రీతిలో పరిష్కరించుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. 2005లో ఏర్పరుచుకున్న మార్గదర్శకాలు, నియమ, నిబంధల ప్రకారమే, ఈ చర్చలు ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. సరిహద్దులను గుర్తించే ప్రక్రియలో వీలైనంత త్వరగా మంచి ఫలితాలు సాధించాలని ఇరుదేశాలు నిర్ణయించాయని రణధీర్ జైస్వాల్ చెప్పారు. ఇందుకోసం ఔవీజజ (సరిహద్దు వ్యవహారాలపై సంప్రదింపులు, సమన్వయం కోసం ఏర్పాటు చేసిన వర్కింగ్ మెజానిజం) పరిధిలోని సరిహద్దు గుర్తింపు నిపుణుల కమిటీ తన చర్చలు మరింత వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీని ద్వారా సరిహద్దు గుర్తింపు ప్రక్రియలో వీలైనంత త్వరగా సానుకూల ఫలితాలు సాధించేలా ఇరుదేశాలు ముందడుగు వేయనున్నాయని ఆయన వెల్లడించారు.

**నేపాల్‌లోని భారత పర్యటకుల పరిస్థితి ఏంటి?**

మరోవైపు నేపాల్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల నుంచి సురక్షితంగా బయటపడిన భారత పర్యటకులను, ఆ దేశంలోని భారత రాయబారి నవీన్ శ్రీవాస్తవ త్రిభువన్ శుక్రవారం కలుసుకున్నారు. కాఠ్?మండు నుంచి ఇండిగో విమానంలో భారత్‌కు తిరుగు ప్రయాణమైన భారతీయ పౌరులకు ఆయన వీడ్కోలు పలికారు. ఈ విషయాన్ని నేపాల్?లోని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. నేపాల్?లోని రుసువా, ధాడింగ్, నువాకోట్? సహా ఇతర ప్రాంతాల్లో భారీ ఆకస్మిక వరదల వల్ల వందలాది మంది మరణించగా, మరెందరూ గల్లంతయ్యారు. ఇళ్లు, వంతెనలు, జలవిద్యుత్ మౌలిక సదుపాయాలు, రోడ్లు చాలా వరకు దెబ్బతిన్నాయి. అయితే వరద ప్రభావిత ప్రాంతాల నుంచి 85 మంది భారతీయులతో సహా కనీసం 121 మంది విదేశీ పర్యటకులను భద్రతా దళాలు రక్షించినట్లు నేపాల్ టూరిజం బోర్డు శుక్రవారం తెలిపింది. నేపాల్ టూరిజం బోర్డు ఇచ్చిన సమాచారం ప్రకారం, భద్రతా దళాలు కాపాడిన పర్యటకులలో 9 మంది దక్షిణ కొరియా పౌరులు, 16 మంది చైనా పౌరులు కూడా ఉన్నారు.



శుక్రవారం నాటికి ఉన్న సమాచారం ప్రకారం, నేపాల్ వరదల్లో చిక్కుకుని మరణించిన వారి సంఖ్య 538కి పెరిగింది. మరోవైపు ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఆపరేషన్‌లో 2.391 మంది నేపాల్ ఆర్మీ సిబ్బందితో పాటు, మొత్తం 7,451 మంది భద్రతా సిబ్బందిని నేపాల్ రంగంలోకి దింపింది.

**మరోసారి ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదం?**

నేపాల్?ను ఇప్పటికే ఆకస్మిక వరదలు అతలాకుతలం చేయగా, నీటి మట్టాలు పెరగడం వల్ల మరోసారి వరదలు వచ్చే ప్రమాదం ఉందని జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎన్?డీఆర్?ఆర్?ఎంఏ) శుక్రవారం వెల్లడించింది. అందువల్ల భోటెకోశి, త్రిశూలి ప్రాంతాల్లోని ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది.

**భారత్‌లోకి కొట్టుకువస్తున్న మృతదేహాలు**

మరోవైపు నేపాల్‌ను ముంచెత్తిన వరదలు వల్ల మరణించిన వారి మృతదేహాలు ఇప్పుడు మన దేశంలోని నదుల్లోకి కొట్టుకొస్తున్నాయి. ఉత్తర్‌ప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్, బిహార్‌లోని వాల్మీకి నగర్ బ్యారేజ్ వద్ద ఇప్పటివరకు 5 మృతదేహాలు లభ్యమయ్యాయి. ముఖ్యంగా యూపీలోని మహారాజ్‌గంజ్ జిల్లా పరిధిలో గండక్ నదిలో నాలుగు గుర్తుతెలియని మృతదేహాలను సశస్త్ర సీమా బల్ బలగాలు వెలికితీశాయి. అవి తీవ్రంగా కుళ్లిపోయిన స్థితిలో ఉన్నాయని, వాటిని జిల్లా ఆస్పత్రి మార్చురీకి తరలించామని అధికారులు తెలిపారు. అటు బిహార్‌లోని వాల్మీకి నగర్ బ్యారేజ్ వద్ద కూడా మరో మృతదేహం లభ్యమైంది. ఈ మృతదేహాలు నేపాల్ వరదల్లో గల్లంతైన వారివేనా లేదా అనేది నిర్ధరించేందుకు ఆ దేశ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు భారత అధికారులు వెల్లడించారు.

## నేపాల్‌లో 579 మంది మృతి..



**నేపాల్ :** నేపాల్ వరదల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలను రెస్క్యూ బృందాలు ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో ఇప్పటివరకు 579 మృతదేహాలు వెలికితీసినట్లు నేపాల్ పోలీసులు వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు. ఈ విపత్తులో ఇప్పటివరకు 1473 మంది గాయాలపాలైనట్లు పేర్కొన్నారు.

**320 మంది భారతీయులు గల్లంతు..**

మరోవైపు, నేపాల్‌లో 320 మంది భారతీయల ఆచూకీ ఇంకా తెలియలేదని భారత విదేశాంగశాఖ వెల్లడించింది. చైనా వైపు 400 మంది భారతీయులు సురక్షితంగా ఉన్నారని, వారిలో 96 మంది రోడ్డు మార్గంలో సురక్షితంగా నేపాల్‌లోకి ప్రవేశించారని పేర్కొంది. మరో 21 మంది కాఠ్‌మాండూ నుంచి దిల్లీకి చేరుకున్నారని తెలిపింది.

**కిలో మీటర్ల దూరం కొట్టుకువచ్చిన మృతదేహాలు..**

నదీ పరివాహక ప్రాంతంలో మృతదేహాలను వెలికితీసే ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో యూపీలోని మహారాజ్‌గంజ్ జిల్లాలో నాలుగు, కుషీనగర్ జిల్లాలో మూడు మృతదేహాలు లభ్యమయ్యాయని అధికారులు వెల్లడించారు. ఇవి నేపాల్ నుంచి కొట్టుకువచ్చినట్లు భావిస్తున్నామని మహారాజ్‌గంజ్ జిల్లా మెజిస్ట్రేట్ గౌరవ్ సింగ్ సోగార్వాల్ తెలిపారు. ఈ మృతదేహాలు ఎవరివనే విషయం ఇంకా నిర్ధరణ కాలేదని, ఇదే విషయంపై నేపాల్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు చెప్పారు.

**చైనా వైపు 558 మంది..**

టిబెట్‌లోని చైనా-నేపాల్ సరిహద్దులో ఉన్న గీరోంగ్ కౌంటీలో సంభవించిన ఆకస్మిక వరదల్లో 558 మంది గల్లంతైనట్లు చైనా వెల్లడించింది. ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపింది. గల్లంతైన వారిలో 260 మంది విదేశీయులే ఉన్నారని పేర్కొన్నప్పటికీ వారి వివరాలు మాత్రం వెల్లడించలేదు. ఇదిలా ఉంటే, టిబెట్ వైపున ఉన్న ఒక సరస్సు కట్టలు తెంచుకొని ప్రవహిస్తోందని నేపాల్ వెల్లడించింది. వరద ప్రభావిత ప్రాంతంలో సహాయక చర్యలు చేపడుతోన్న బృందాలు అక్కడి నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని హెచ్చరించింది.

## 1.77 అంగుళాలు వంగిన భాక్రా నంగల్ డ్యామ్ గోడ - క్లారిటీ ఇచ్చిన కేంద్రం



పంజాబ్‌లోని భాక్రా నంగల్ డ్యామ్ గోడ 1.77 అంగుళాలు వంగిందని సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్ అవుతోంది. ఒకవేళ డ్యామ్ తెగిపోతే దిల్లీ సహా పలు నగరాలు మునిగిపోతాయనే భయాలు ఈ వీడియో వల్ల రేకెత్తాయి. అయితే ఈ విషయంపై ప్రభుత్వ అధికారిక నిజ నిర్ధరణ విభాగమైన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) కీలక ప్రకటన చేసింది. ఈ వాదనను పూర్తిగా తప్పుదోవ పట్టించేదిగా, అవాస్తవమైనదిగా పేర్కొంది. 2026 ఆగస్టు 27న భాక్రా నంగల్ డ్యామ్ గోడలో నమోదైన అసలు కదలిక కేవలం 0.86 అంగుళాలు మాత్రమేనని పీఐబీ స్పష్టం చేసింది. ఇది ఇంజినీరింగ్ భద్రతా ప్రమాణాల ప్రకారం నిర్దేశించిన సాధారణ పరిధిలోనే ఉందని వెల్లడించింది.

**వదంతులను, తప్పుడు వార్తలను నమ్మొద్దు!**

మరోవైపు, భాక్రా నంగల్ డ్యామ్ నిర్మాణాత్మకంగా పటిష్టంగానే ఉందని అధికారులు, నిపుణులు తెలిపారు. దాని స్థిరత్వానికి ఎలాంటి ముప్పు లేదని ధ్రువీకరించారు. ఈ ఆనకట్టను ప్రపంచంలోనే అత్యంత ప్రధానమైన డ్యామ్‌ల్లో ఒకటిగా పరిగణిస్తారని వెల్లడించారు. ఒత్తిడి, రంధ్ర పీడనం, లీకేజీ వంటి కీలక నిర్మాణ భద్రతా సూచికలు నిర్దేశించిన సురక్షిత పరిమితుల్లోనే ఉన్నాయని స్పష్టం చేశారు. కాగా, భాక్రా నంగల్ డ్యామ్ భద్రతపై సోషల్ మీడియాలో ప్రచారంలో అవుతున్న వీడియోలను, భయాందోళనలు సృష్టించే వదంతులను నమ్మొద్దని పీఐబీ, పంజాబ్ ప్రభుత్వం ప్రజలను కోరాయి. భాక్రా నంగల్ ఆనకట్ట భద్రతకు సంబంధించిన సమాచారం కోసం అధికారిక, ధ్రువీకరించిన మూలాల నుంచి వచ్చిన సమాచారాన్ని మాత్రమే నమ్మాలని విజ్ఞప్తి చేశాయి. పీఐబీ, అధికారులు ప్రకటనతో భాక్రా నంగల్ డ్యామ్ గోడ వంగిందన్న దుష్ప్రచారానికి తెరపడింది.

**కొన్నాళ్ల క్రితం మంత్రి ప్రకటన**

కొద్ది రోజుల క్రితం పంజాబ్ జలవనరుల శాఖ మంత్రి బరీందర్ కుమార్ గోయల్ కూడా రాష్ట్ర అసెంబ్లీలో భాక్రా నంగల్ డ్యామ్ గురించి ప్రసంగించారు. ఈ క్రమంలో ఆనకట్ట భద్రతపై ఉన్న ఆందోళనలను తగ్గించేందుకు ప్రయత్నించారు. భాక్రా నంగల్ డ్యామ్ గోడలో తాత్కాలిక కదలిక, దాని ఇంజినీరింగ్ డిజైన్‌లో ఒక సాధారణ భాగమని గోయల్ అన్నారు. నీటి ఒత్తిడి పెరిగినప్పుడు స్వల్ప కదలిక సంభవించవచ్చని, ఒత్తిడి తగ్గినప్పుడు నిర్మాణం తిరిగి యథాస్థితికి వస్తుందని తెలిపారు. గత 40 ఏళ్లలో భాక్రా నంగల్ డ్యామ్ గోడలో ఇలాంటి కదలికలు 15 సార్లు నమోదయ్యాయని వివరించారు. అందుకే ఈ విషయంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. భాక్రా నంగల్ ఆనకట్ట సురక్షితంగానే ఉందని చెప్పారు.

**పంజాబ్ సర్కార్‌కు హరియాణా ప్రభుత్వం విజ్ఞప్తి**

ఇటీవలే పంజాబ్ వద్ద భాక్రా రిజర్వాయర్‌లో అదనంగా మిగిలిపోయిన తాగునీరు తమకు ఇవ్వాలని హరియాణా సర్కార్ కోరింది. లేకపోతే ఆ నీరు పాకిస్థాన్‌కు వెళ్లడం మినహా ప్రయోజనం లేదని అభిప్రాయపడింది. దిల్లీలో ఆప్ అధికారంలో ఉన్నన్నాళ్లు నీటి విడుదలకు పంజాబ్ ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరాలు లేవని పేర్కొంది. ప్రస్తుతం అక్కడ ఆప్ ప్రభుత్వం లేదని వెల్లడించింది. అలాంటి సమయంలో దిల్లీ ప్రజలను శిక్షించేలా పంజాబ్ ప్రభుత్వం వ్యవహరించకూడదని కోరింది. అసలు హరియాణాకు రావాల్సిన వాటా జలాలే రాలేదని స్పష్టం చేసింది. భాక్రా నంగల్ ఆనకట్ట నిర్మాణం 1948వ సంవత్సరంలో మొదలై 1963లో పూర్తైంది. దీని ఎత్తు 741 అడుగులు (226 మీటర్లు). ఈ డ్యామ్ ఇంచుమించు 10 మిలియన్ ఎకరాలకు పంట నీరును అందిస్తుంది. ఈ డ్యామ్‌ను ఉత్తర భారతదేశంలోని పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ సరిహద్దులలో నిర్మించారు. ఈ డ్యామ్ నిర్మాణానికి ముఖ్య కారణం సట్లెజ్-బియాస్ నదీ పరీవాహక ప్రాంతంలో వరదలను నిరోధించడం, పంట పొలాలకు సాగునీటి పంపిణీ, జల విద్యుత్తు (హైడ్రో విద్యుత్) ను ఉత్పత్తి చేయడం. ప్రస్తుతం భాక్రా నంగల్ ప్రాజెక్టు పంజాబ్, హరియాణా, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్ నీటి అవసరాలను తీరుస్తోంది.

# తెలుగు భాష పరిరక్షణ అందరి బాధ్యత:శ్రీ శంకరానంద గిరి స్వామి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కేసీ హరి కుమార్

**గుంతకల్లు ఆగస్టు 28 (ప్రజా జ్యోతి):** తెలుగు భాషా పరిరక్షణ అందరి బాధ్యత అని వక్తలు అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ శంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాల (అటానమస్) లో గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని కళాశాలలో తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ప్రిన్సి పాల్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ శ్రీ కేసీ హరికుమార్ ముఖ్యఅ తిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ భాష, సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. తెలుగుభాష పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాల న్నారు. ప్రతి విద్యార్థి మాతృభాషలో ప్రావీణ్యం సాధించాలని, అప్పుడే పరభాషలపై పట్టు వస్తుందని అన్నారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని గుర్తించి,ప్రతి ఒక్కరు తెలుగు ఖ్యాతిని విస్తృతం చేయాలన్నారు. తెలుగు భాషను భావితరాలకు అందించాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నా రు. భాష అంటే కేవలం మాట్లాడే మాటలే కాదని, అందులో మాధుర్యాన్ని సాహిత్య రూపంలో ప్రతి ఒక్కరూ ఆస్వాదించాలని ఆయన సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వెంకటే శ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధికి పరభాష ఆవశ్యకత ఉన్నప్పటికీ మాతృభాషలో విద్యాబోధన ద్వారానే విద్యార్థుల సృజనాత్మకత పెరుగుతుం దని, భాష ఎలా బ్రతకాలో నేర్పిస్తుందని, సంస్కృతి, సాంప్రదాయా లను తెలియజేస్తుందని తెలిపారు. అవసరాల రీత్యా ఇతర భాషలు నేర్చుకున్నప్పటికీ మాతృభాషను విస్మరించ కూడదన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ సురేష్ బాబు,అధ్యాపకులు వెంకట సుబ్బమ్మ,సువర్ణ దేవి, భారతి పాల్గొన్నారు.



# రూ.4 కోట్లతో ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి-ఎమ్మెల్యే సత్యప్రభ

**--అదనపు తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ**

**--పీఎం ఉషా పథకం ద్వారా నూతన తరగతి గదుల నిర్మాణం**

**కాకినాడ జిల్లా ఆగస్టు 28 (ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్ష అభియాన్ (పీఎం--ఉషా) పథకం ద్వారా సుమారు రూ.4 కోట్ల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యంలో పీఎం--ఉషా పథకం ద్వారా కళాశాలకు అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టడం సంతోషకరమన్నారు.విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.విద్యార్థులు అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిం చారు.కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ డి. సునీతతో పాటు కళాశాల సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. నూతన తరగతి గదులు అందుబా టులోకి రావడంతో విద్యా ర్థులకు మరింత సౌకర్యవం తమైన వాతావ రణంలో విద్యా భ్యాసం చేసే అవకాశం కలుగు తుందని పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో కూటమి నాయకులు బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి,అలమండ చలమయ్య లింగం పర్తి సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్,అన్నవరం ట్రస్ట్ బోర్డు మెంబెర్ ధనేకుల సూర్యభాస్కరం వీరభద్రం,గట్టెం వెంకటరమణ జిగటాపు సూరిబాబు,వైభోగుల సుబ్బారావు, ఎండగుండి నాగబాబు సామంతుల గోపి,దొంతంశెట్టి శైలజ, ఎంఈఓ అబ్బాయి,డాక్టర్ సకిరెడ్డి విజయబాబు, కళాశాల ప్రిన్సిపాల్ డి సునీత ,ప్రయోగమూర్తి,కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి దేవిగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారు......







**చాగలమర్రి, ఆగస్టు 28( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రిలో శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు పుల్లేటికుర్తి రాధాకృష్ణ విశేష పూజలు జరిపించారు. మహిళలందరూ అమ్మవారిని వరలక్ష్మి దేవిగా అలంకరించి విశేష పూజలు జరిపించారు. ఉభయదారుల ఆధ్వర్యములో అమ్మవారికి వడిబయ్యం సమర్పించారు. ఉభయదారులుగా ఆదవేని సత్యనారాయణ ధర్మపత్ని రాధిక , భరత్ కుమార్ , సుజిత్ కుమార్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.మహిళలందరూ శ్రీ లలిత సహస్రనామాలు పఠించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ, ధర్మకర్త వంకదార లక్ష్మణబాబు, ప్రధాన కార్యదర్శి కూరపాటి రామకృష్ణ వరప్రసాద్, కమిటీ సభ్యులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# కోసిగి మార్కెట్ యార్డ్ నందు క్రయ,విక్రయాలు జరపాలి...

## అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిన వ్యవసాయ మార్కెట్

## దీన స్థితిలో ఉన్న కోసిగి మార్కెట్ యార్డ్ పరిశీలించిన సిపిఐ నాయకులు....




**కౌతాళం, ఆగష్టు 28 ప్రజా జ్యోతి** కోసిగి మండల కేంద్రంలో 30 ఎకరాలలో వ్యవసాయ మార్కెట్ యార్డు ఏర్పాటు చేసి దాదాపు 40 సంవత్సరాలు అయినప్పటికీ మార్కెట్ యార్డులో క్రయ,విక్రయాలు జరపకుండా అధికారులు పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్ మండల కార్యదర్శి గోపాల్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్షులు తాయన్న ,ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు ఓంకార స్వామి తదితరులు మార్కెట్ యార్డ్ ను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోసిగి,కౌతాళం,మంత్రాలయం,మండలాల రైతులకు అందుబాటులో ఉన్నటువంటి కోసిగి వ్యవసాయ మార్కెట్ యార్డులో క్రయా విక్రయాలు జరుపకపోవడం దారుణమని,అన్నారు స్థానిక రైతులు పండించిన పంటలను ఆదోని,ఎమ్మిగనూరు, మార్కెట్ యార్డ్ కి పోవడం వలన రైతులకు రవాణా చార్జీలు అధికమవుతున్నాయని అదే ఇక్కడే ఉన్న మార్కెట్ యార్డ్ నందు లావాదేవీలు ప్రారంభిస్తే కరువుతో అల్లాడుతున్నటువంటి మండల ప్రజలకు కూడా ఉపాధి దొరుకుతుందని అన్నారు. మార్కెట్ యార్డ్ నందు తక్షణమే ప్లాట్ ఫారాలు,షాపులు, గోదాములు వీధి దీపాలు సీసీ కెమెరాలు త్రాగునీరు సౌకర్యం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు అలాగే అధికారుల నిర్లక్ష్యం వల్ల లక్షలాది రూపాయలతో నిర్మించినటువంటి మార్కెట్ యార్డు ఏమాత్రం వినియోగం లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిందని, రైతుల వ్యాపారాల ప్రయోజనాల కోసం నిర్మించిన మార్కెట్ యార్డును పాలకవర్గం పర్యవేక్షణ లోపంతో మందుబాబులు వీరంగం సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే మార్కెట్ యార్డుకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రజా సంఘ నాయకులు, వెంకటేష్, సత్యం, స్వామి దాసు ఉల్లిగయ్య లక్ష్మన్న, మహాదేవ తదితరులు పాల్గొన్నారు

# మంత్రాలయం భక్తులకు నందవరం పోలీసుల ట్రాఫిక్ సూచనలు





**నందవరం, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి):** మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి 355వ వార్షిక ఆరాధన మహోత్సవాలకు వచ్చే, తిరిగి వెళ్లే భక్తులు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి, నందవరం ఎస్సై తిమ్మారెడ్డి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ముగతి సర్కిల్, ధర్మపురం టోల్‌గేట్ వద్ద ట్రాఫిక్ సూచనల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు, రాత్రి 12 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ధర్మపురం టోల్‌గేట్ వద్ద 'స్టాప్ అండ్ ఫేస్ వాష్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.వాహనాల వేగాన్ని నియంత్రిం చేందుకు బారికేడ్లు ఏర్పాటు చేశామని, డ్రైవర్లు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం చేయరాదని, నిద్రమత్తుగా ఉంటే విశ్రాంతి తీసుకోవాలని కోరారు. వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. అత్యవసర సమయంలో డయల్ 100, 112 లేదా 9121101150కు ఫోన్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో కానిస్టేబుల్ వీరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారుల బాధ్యతారాహిత్యంపై జేసీకి బీజేపీ నేత ఫిర్యాదు



**నందవరం, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** నందవరం మండలంలోని వివిధ సమస్యలు, అధికారుల బాధ్యతారాహిత్యంపై బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ జాయింట్ కలెక్టర్‌కు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా పత్రిక ప్రకటన ద్వారా మాట్లాడుతూ ముగతి--నాగలదిన్నె ప్రధాన రహదారి గుంతలమయంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారిందని, తాత్కాలికంగా కంకర వేయడం కాకుండా శాశ్వతంగా రహదారిని అభివృద్ధి చేయాలని కోరారు.అలాగే నందవరం తహశీల్దార్ రైతుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అలాగే నందవరం ఎస్ఐ తిమ్మారెడ్డి వ్యవహారశైలిపై ఫిర్యాదు చేస్తూ, పలు విషయాల్లో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, ఆధారాలతో లోకాయుక్తను ఆశ్రయిస్తామని గురురాజ్ దేశాయ్ తెలిపారు.

# ఆదోనిలో పత్తి గరిష్ఠ ధర రూ.9,309



**ఆదోని, ఆగస్ట్ 28(ప్రజాజ్యోతి):** ఆదోని వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం ధరలు వెలువడ్డాయి. పత్తి గరిష్ఠ ధర రూ.9,889, వేరుశనగ రూ.9,309, ఆముదాలు రూ.6,828, పూల విత్తనాలు రూ 5,701 పలికాయి. 2 రోజులుగా పత్తి ధరలు రూ. 10 వేల లోపు తగ్గుముఖం పట్టడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ యార్డులో వేరుశనగ గ్రేడింగ్ పద్ధతిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ం

# రేవంత్ రెడ్డికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది

-మొదటిపేజీ తరువాయి



పండుగ వాతావరణంలో ఎలాంటి వ్యాఖ్యలు చేయను. నేను అందరికీ సోదరినే. సీఎం రేవంత్ రెడ్డికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది. రేవంత్ రెడ్డికి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే శక్తి ఇవ్వాలని, ఆడబిడ్డల ఆశీర్వాదాలు రేవంత్ రెడ్డికి ఎప్పుడూ ఉండాలని దేవుడిని కోరుకున్నా' అని తెలిపారు."రాఖీ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నాను. సీఎం రేవంత్ రెడ్డికి ఆడపడుచులందరి దీవెనలు ఉంటాయి. వారు సుపరిపాలన అందించాలని, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు వారికి శక్తియుక్తులు భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటున్నాను. సీఎం రేవంత్ ఆశీస్సులు ఆడపడుచులందరిపై ఉండాలని కోరుతున్నా"

**పరకాల వివాదం తర్వాత తొలిసారి**

పరకాల వివాదం తర్వాత కొండా సురేఖ సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లడం ఇదే తొలిసారి. పీసీసీ క్రమశిక్షణా కమిటీ మంత్రి కొండా సురేఖకు నోటీస్ ఇవ్వగా, కుమార్తె చేసిన ఆరోపణలకు తానెలా బాధ్యురాలిని అవుతానని సురేఖ సమాధానం ఇచ్చారు. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతోనే పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో సీఎం నివాసానికి కొండా సురేఖ వెళ్లడం చర్చనీయాంశంగా మారింది.

మరోవైపు ప్రతి ఏడాది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టడం సంతోషంగా ఉందని మంత్రి సీతక్క అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులతో పాటు మహిళా కమిషన్ ఛైర్?పర్సన్ గద్వాల విజయలక్ష్మి, సభ్యులు, వివిధ కార్పొరేషన్ ఛైర్మన్లు, బ్రహ్మకుమారీస్, కాంగ్రెస్ మహిళా నాయకులు, మలక్?పేటలోని గవర్నమెంట్ హైస్కూల్ ఫర్ ది బ్లైండ్ గర్ల్స్ విద్యార్థినిలు రాఖీ కట్టారు. "రాష్ట్రంలో, దేశ విదేశాల్లో ఉన్న అక్కాచెల్లెళ్లందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు. గత 12 సంవత్సరాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రతి ఏటా రాఖీ కడుతున్నాను. ఓ ఆదివాసి బిడ్డగా ఉన్న నన్ను మంత్రిగా ఈ స్థాయికి తీసుకురావడంలో ఆయన కృషి, మద్దతు ఎంతో ఉంది. ప్రతి సంవత్సరం మొదటగా ములుగు నియోజకవర్గంలో రాఖీ పౌర్ణమి జరుపుకొంటాం. సమ్మక్క సారలమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నా. అక్కా అని అభిమానంతో వచ్చే ప్రతి ఒక్కరికి రాఖీ కడుతూ ఉంటాను. ప్రజా సేవకే ఈ జీవితం అంకితం చేస్తూ మరింత ముందుకు వెళ్తామని తెలియజేస్తున్నా"- సీతక్క, మంత్రి

# శ్రావణ పౌర్ణమి రాఖీ పూర్ణిమ

**నంద్యాల:ఆగస్టు=28 ప్రజాజ్యోతి** అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి.. సోదరులకు అక్కా చెల్లెళ్లు రాఖీకట్టే సంప్రదాయం అనాదిగా వస్తోంది. రాఖీ పండుగ విశిష్టత ఏదో బద్ధో బలీరాజా దానవేంద్రో మహాబలా:తేనత్వం అనుబంధామి రక్షమాంచమాంచలం' అంటూ రక్షకోరిన తన సోదరిని బలి చక్రవర్తి రక్షిస్తూ ఎలాంటి ఆటంకాలెదురైనా తడబడక ధైర్యంతో ఎదురు నిలిచాడు. అటువంటి మహావీరునితో తన సోదరుడిని పోలుస్తూ సోదరి తనకి రక్షణ నివ్వమని కోరుతుంది. ఈ రాఖీ కట్టిన సోదరికి తగిన బహుమానం ఇస్తూ సోదరుడు ఆశీర్వదిస్తాడు. రాఖీ పౌర్ణమి, శ్రావణ పూర్ణిమ, జంధ్యాల పూర్ణిమ ఇలా ఎన్నో రకాలుగా దేశమంతా ప్రజలు ఆనందోత్సాహాలతో ఈ పండుగను జరుపుకుంటారు.దేవతలు, ప్రకృతి ఆరాధన, ఆత్మీయత అనురాగబంధాలు, సకల పూజారాధనలు కారణాలు, చరిత్రలు ఏవైనప్పటికీ ఉన్మాదం, విచక్షణ లాంటి వెకిలి చేష్టలతో మానవతా విలువులు మంటగలుస్తున్న ప్రస్తుత కాలంలో రాఖీ పౌర్ణమి తన విశిష్టతను చాటిచెబుతూ సోదర ప్రేమ పటిష్టతకు దోహదపడుతుంది. తెలుగు రాష్ట్రాల్లో తమ సోదరులకు సోదరి రాఖీ కట్టి, మిఠాయిలు తినిపిస్తారు. మనం రాఖీ పండుగను ఇలానే చేసుకుంటాం.ఏడాదికి వచ్చే ద్వాదశ పౌర్ణమిల్లో శ్రావణ పౌర్ణమికి చాలా విశిష్టత ఉంది. సాధారణంగా జంధ్యాన్ని ధరించేవారు ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు. దీనినే ఉపాకర్మ అంటారు. ఉపాకర్మను యజ్ఞోపవీతం పేరుతో పిలుస్తారు. దీనికి అంటే యాగ కర్మతో పునీతమైన దారం అని అర్థం. పాల్కురికి సోమనాథుడు దీనిని నూలి పౌర్ణమి అన్నాడు. ఎందుకంటే నూలుతో తయారుచేసిన జంధ్యాన్ని ధరించడమే దీనికి కారణం. వేదాధ్యయనానికి ప్రతీకైన ఉపాకర్మను ఆచరించాలి. దీనికి ముందు ఉపనయనం జరిపించి జంధ్యాన్ని వేయడం ఆచారం. యజ్ఞోపవీతం ధరించినవారు ద్విజులు. ద్విజులు అంటే రెండు జన్మలు కలవారని అర్థం. తల్లి గర్భం నుంచి జన్మించడం మొదటిది కాగా, ఉపనయనం అనంతరం గురువు నుంచి జ్ఞనాన్ని పొందడం రెండోది. ఉపనయం సమయంలో యజ్ఞోపవీతానికి జింక చర్మాన్ని కడతారు. దీనిని ఉపాకర్మ కార్యక్రమంలో శ్రావణ పౌర్ణమి నాడు వదిలిపెడతారు. ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త యజ్ఞోపవీతాన్ని ధరించి పాతది విసర్జించాలి. పరిపక్వతకు, పరిశుద్ధతకు యజ్ఞోపవీతం దివ్యౌషధం. ఇది ఉపనయన సంస్కారం ఉన్నవారికే పరిమితమైనా మిగతావారు కూడా అష్టోత్తరాలతో గాయత్రీదేవిని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయి. అవివాహితులు మూడు పోగుల జంధ్యాన్ని, వివాహమైన వారు మూడు ముడులున్న తొమ్మిది పోగుల జంధ్యాన్ని ధరిస్తారు. ఈ పండుగ రక్తం పంచుకుని పుట్టిన సోదరుల మధ్యే కాదు. ఏ బంధుత్వం ఉన్నా లేకపోయినా, ఒక సోదరుడు, సోదరి భావనలతో రాఖీ కట్టడం జరుగుతోంది. కేవలం సోదరీసోదరుల అనుబంధానికి గుర్తుగా మాత్రమే కాకుండా ఆత్మీయుల మధ్య కూడా ఐకమత్యానికి పరస్పర సహకారానికి చిహ్నంగా చేసుకోవడం కనిపిస్తుంది.రాఖీ రోజు ఉదయాన్నే తలార స్నానం చేసి, కొత్త బట్టలు వేసుకుని రాఖీకి సిద్ధపడతారు. అక్కచెల్లెళ్లంతా బుద్ధిగా కూర్చున్న అన్నదమ్ములకి రాఖీని కడతారు. రాఖీని కట్టేటప్పుడు 'యేన బద్ధో బలీరాజా దానవేంద్రో మహాబలః తేన త్వామభి బధ్నామి రక్షమాచల మాచల' అనే స్తోత్రాన్ని కూడా చదువుతారు. ఎలాగైతే ఆ విష్ణుమూర్తి, బలిచక్రవర్తిని బంధించాడో, నువ్వు అలాగే ఇతణ్ని అన్ని కాలాలలోనూ విడవకుండా ఉండు అని దీని అర్థం. ఆ తరువాత హారతిని ఇచ్చి, నుదుట తిలకాన్ని దిద్దుతారు. దానికి సంతోషపడిపోయే సోదరులు తమ ప్రేమకు గుర్తుగా వారికి చక్కటి బహుమతులను అందిస్తారు.



## ఉరవకొండ నియోజకవర్గంలో ఉద్రిక్తత



**ఆగస్టు 28 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-**తుంగభద్ర ఎగువ కాలువ ఆయకట్టు రైతులకు సాగు నీరు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ సీపీ పోరుబాట ఉరవకొండ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో హైవే దిగ్బంధం అనంతపురం- బళ్లారి హైవేపై రైతులతో కలిసి బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి హంద్రీనీవా, హెచ్ ఎల్సీ కాలువల ద్వారా వెంటనే సాగు నీరు విడుదల చేయాలని డిమాండ్.ఉరవకొండ సమీపంలోని హంద్రీనీవా బ్రిడ్జి పై నిరసన తో పురుగుల మందు డబ్బాలతో నిరసన తెలిపిన రైతులు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పలు వివాహాలకు హాజరైన కాటసాని ఒబులరెడ్డి



**బనగానపల్లె:ఆగస్టు=28 ప్రజాజ్యోతి** నంద్యాల,వై ఎస్ ఆర్ కడప జిల్లాలో పలు వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి ,ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మల్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి

## వరిలో పొటాష్ లోపం, కాండం కుళ్ళు తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

: ఏడీఏ పి. స్వాతి





**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** వరి పొలాల్లో మురుగు నీరు నిల్వ ఉండటం వల్ల పొటాష్ లోపం, కాండం కుళ్ళు తెగుళ్లు ఆశించే ప్రమాదం ఉందని పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు పి. స్వాతి తెలిపారు. శుక్రవారం ఆమె నియోజకవర్గ పరిధిలోని పలు పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ముందుగా నాట్లు వేసిన పొలాల్లో, మురుగు నీరు నిలిచి ఉన్న చోట వరి ఆకులు గోధుమ లేదా కాషాయ రంగులోకి మారడాన్ని ఆమె గమనించారు. ఆకు మధ్య ఈనె మాత్రం ఆకుపచ్చగా ఉంటుందని, ఇది పొటాష్ లోప లక్షణమని స్పష్టం చేశారు.రైతులు ఆకులు కాషాయ రంగులోకి మారాయని కంగారుపడి అనవసరంగా పురుగుమందులు, తెగుళ్ల మందులు పిచికారీ చేసి డబ్బులు వృథా చేసుకోవద్దని సూచించారు. నివారణకు ముందుగా పొలంలోని మురుగు నీటిని పూర్తిగా తీసివేయాలి. ఎకరాకు 20 కేజీల పొటాష్ ఎరువును చల్లిన తర్వాతే తిరిగి నీరు పెట్టాలలి.లీటర్ నీటికి 10 గ్రాముల చొప్పున ఎంఒపీ కలిపి, ఎకరాకు 100 లీటర్ల ద్రావణాన్ని ఆకులు పూర్తిగా తడిచేలా పిచికారీ చేయాలి. వారం రోజుల తర్వాత మరోసారి ఇదే విధంగా పిచికారీ చేయాలనీ పొటాష్ ఎరువుతో పాటు రైతు సేవా కేంద్రాలలో లభించే పొటాషియం రిలీజింగ్ బ్యాక్టీరియా ని ఎకరాకు 500 మిల్లీలీటర్ల చొప్పున వాడుకోవచ్చు. అన్ని తెలిపారు.అలాగే మడిలో నీరు ఆరిపోతుందనే భయంతో చాలామంది రైతులు మురుగునీటిని అలాగే ఉంచుతున్నారని, దీనివల్ల తదుపరి దశలో కాండం కుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉందని ఏడీఏ తెలిపారు. ఈ తెగులు నివారణకు లీటర్ నీటికి 2 మి.లీ. హెక్సాకోనజోల్ కలిపి, ఎకరాకు 200 లీటర్ల మందు ద్రావణాన్ని పిచికారీ చేయాలని రైతన్నలకు పి. స్వాతి సూచించారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండోలో ఎస్వీఆర్ విద్యార్థినికి స్వర్ణ పతకం

**నంద్యాల:ఆగస్టు=28 ప్రజాజ్యోతి** శ్రీకాకుళంలో జరిగిన పోటీల్లో అండర్--49 కేజీల విభాగంలో ప్రథమ స్థానం. శ్రీకాకుళంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్‌లో ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ విద్యార్థిని పి. జనని సత్తా చాటి స్వర్ణ పతకం సాధించింది. రాష్ట్రస్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి కళాశాలకు, తన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చింది.ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కాలేజ్‌లో డిప్లొమా చదువుతున్న పి. జనని జూనియర్ అండర్--49 కేజీల విభాగంలో పోటీలకు హాజరై ప్రత్యర్థులపై ఆధిపత్యం ప్రదర్శించింది. ఆగస్టు 20, 22, 23 తేదీల్లో శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది జనని సాధించిన విజయంపై ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ హరి ప్రసాద్ రెడ్డి, డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, డిప్లొమా ప్రిన్సిపాల్ రామసుబ్బారెడ్డి హర్షం వ్యక్తం చేసి ఆమెను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో స్వర్ణ పతకం సాధించడం ఎంతో గర్వకారణమని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం



మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు క్రీడలకు కూడా సముచిత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు కళాశాల తరపున అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా వారికి అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ విల్సన్ కుమార్ పాటు విద్యార్థిని తల్లిదండ్రులు మరియు అబ్దుల్ మజీద్ పాల్గొన్నారు.

## పాలేరు వంక ను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె:(సంజామల)ఆగస్టు=28 ప్రజాజ్యోతి** సంజామల గ్రామ శివారు పాలేరు వంక ను పరిశీలించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గుక్కెడు నీళ్లు లేక అల్లాడుతున్న పాలేరు వంక పరివాహక గ్రామాలు.కలుషిత నీరు,వాసన వచ్చే నీరు తో స్నానాలు చేస్తుంటే చర్మ రోగాల బారిన పడుతున్న ప్రజలు అభివృద్ధి గొప్పలు చెప్పుకొంటున్న మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి.నియోజకవర్గంలో గుక్కెడు మంచి నీళ్లు అందించలేని అసమర్థ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి. వ్యవసాయానికి నీళ్లు ఎలాగూ ఇవ్వలేకపోతున్నారు.... కనీసం మంచినీరు అయిన అందించండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు.సంజామల మండలంలోని ముక్కమల్ల, కానాల ,రామభద్రుని పల్లె చెరువులను నింపి త్రాగునీరు అందించండి. శ్రీశైలం రిజర్వాయర్‌లో 873 అడుగులకు నీరు చేరిన కూడా. రాయలసీమకు నీరు అందించలేను చేతకాని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం.యస్ ఆర్ బి సీ కాలువకు నీరు అందిస్తే భూగర్భ జలాలు పెరుగుతాయి అని ఇంగిత జ్ఞానం కూడా లేదా ప్రజలకు త్రాగునీరు అందించకుంటే అవుకు రిజర్వాయర్ ను ముట్టడిస్తాం. వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ఆందోళనలు



చేపడతాం.పాల్గొన్న వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం సూర్యప్రకాశ్ రెడ్డి,సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,అంబటి రవి రెడ్డి,సన్నల జనార్ధన్ రెడ్డి, సంజామల గ్రామ.నాయకులు తోట వెంకటేశ్వర రెడ్డి,తోట రామకృష్ణ రెడ్డి, ఉపేంద్ర రెడ్డి,దాసరి సుబ్బారెడ్డి,మాజీ యంపిటీసి మక్బూల్ హుస్సేన్,తలారి రాముడు తదితరులు...

## గ్రాండ్ చెస్ టూర్ గెలిచిన తొలి భారతీయుడు ప్రజ్ఞానంద



**నంద్యాల:ఆగస్టు=28 ప్రజాజ్యోతి** సెయింట్ లూయిస్‌లో గురువారం జరిగిన గ్రాండ్ చెస్ టూర్ ఫైనల్స్‌లో, ఫాబియానో కరువానాపై అద్భుతమైన పునరాగమనంతో ప్రజ్ఞానంద విజయం సాధించారు. దీనితో, చెన్నైకి చెందిన ఈ గ్రాండ్‌మాస్టర్ ఈ పోటీలో తన తొలి టైటిల్‌ను, దాదాపు రూ.2 కోట్ల ప్రైజ్ మనీని గెలుచుకున్నారు. ఈ విజయం భారతీయ గ్రాండ్‌మాస్టర్‌కు గ్రాండ్ చెస్ టూర్ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచింది. దీంతో గ్రాండ్ చెస్ టూర్‌ను గెలుచుకున్న మొదటి భారతీయ క్రీడాకారుడిగా ప్రజ్ఞానంద నిలిచారు.

## ఆచంటలో దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహం ఏర్పాటు చేస్తాం.

కారుణ్య ట్రస్ట్ అధినేత
తుంగ నాగేశ్వరరావు.



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగష్టు 28.** ఆచంట మండల, నియోజకవర్గ కేంద్రమైన ఆచంటలో దొమ్మేటి వెంకటరెడ్డి సేవలను స్మరించుకుంటూ ఆయనకు ఘన నివాళిగా ఆచంటలో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కారుణ్య ట్రస్ట్ నిర్ణయించిందని ట్రస్ట్ అధినేత తుంగ నాగేశ్వరరావు తెలిపారు.దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ శుక్రవారం ఈ ప్రతిపాదనను నాగేశ్వరావు ప్రకటించారు. ఆచంట నియోజకవర్గ శాసన సభ్యులు పితాని సత్యనారాయణ ఆచంటలో స్థలం కేటాయిస్తే, కారుణ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తుంగ నాగేశ్వరరావు వెల్లడించారు. ప్రజా సేవకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుల సేవలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆచంటలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే భవిష్యత్తు తరాలకు దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన సేవలు తెలుస్తాయని ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లవచ్చని నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సానుకూలంగా స్పందించి తగిన స్థలాన్ని కేటాయిస్తే, విగ్రహ ఏర్పాటుకు సంబంధించిన పూర్తి బాధ్యతను కారుణ్య ట్రస్ట్ తీసుకుంటుందని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెగుల త్రిమూర్తులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలు అన్నా క్యాంటీన్‌లో సీఈఓ వంశీధర్ ఆకస్మిక తనిఖీ: భోజన నాణ్యతపై ప్రజలతో ఆరా

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మున్సిపాలిటీ పరిధిలోని అన్నా క్యాంటీన్‌ను సీఈఓ వంశీధర్ శుక్రవారం నాడు ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల ఆకలి తీర్చడం కోసం ఏర్పాటు చేసిన ఈ క్యాంటీన్ పనితీరును, అక్కడ అందుతున్న సేవల విధానాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు.క్యాంటీన్‌కు పరిశీలించిన అనంతరం సీఈఓ వంశీధర్ , అక్కడ భోజనం చేస్తున్న సామాన్య ప్రజలు, కూలీలతో నేరుగా ముఖాముఖి మాట్లాడారు. రోజూ ఇక్కడ అందిస్తున్న భోజనం నాణ్యత ఎలా ఉంది? క్వాంటిటీ సరిపోతోందా? క్యాంటీన్ సిబ్బంది ప్రవర్తన ఎలా ఉంటోంది? అని అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్‌లో కేవలం రూ. 5 లకే లభిస్తున్న ఈ భోజన వసతి పట్ల ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. భోజనం చాలా రుచిగా, నాణ్యంగా ఉంటోందని వారు సీఈఓ దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం ఆయన క్యాంటీన్ వంటగదిని, భోజన శాలను, ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి సిబ్బందికి ఆయన పలు కీలక సూచనలు చేశారు. క్యాంటీన్ లోపల, బయట పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని అయినా తెలిపారు. క్యాంటీన్‌కు వచ్చే ప్రజలకు తాగునీరు వంటి కనీస సౌకర్యాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అన్నా క్యాంటీన్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, మరింత మెరుగైన సేవలు అందించేందుకు స్థానిక అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా సీఈఓ పిలుపునిచ్చారు.ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో గొల్లప్రోలు మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి , అన్నా క్యాంటీన్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ గుళ్ల సుబ్బారావు , కమిటీ సభ్యులు గోపి , సచివాలయ సిబ్బంది ,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వై వి యు లో అక్రమ నియామకాలు ఆప్కాస్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ఫిర్యాదు

ఏపీ జెఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు.

రాష్ట్ర సచివాలయం, ఫైనాన్స్ సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీ

దృష్టికి వై వి యు ఆప్కాస్ ఉద్యోగుల సమస్యలు



**చెన్నూరు ,ఆగస్టు ,28,** కడప యోగివేమన విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ఉద్యోగ నియామకాలు అవకతవకలు. యూనివర్సిటీలో ఈఎస్ఐ. ఈపీఎఫ్ వంటి సదుపాయాలు కల్పించే ప్రయత్నాలు చేస్తూ అధికారులు నిధులను పక్కదారి పట్టించడం జరుగుతున్నదని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం కడప జిల్లా ఆప్కాస్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు, వై వి యు యూనివర్సిటీ నాయకులు తప్పేట చంద్రశేఖర్ రెడ్డి. న రెడ్డి రమేష్ రెడ్డి. పీవీ రాధాకృష్ణ. మాచునూరు అనిల్ కుమార్ రెడ్డి. కలిసి ఏపీ జెఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తో కలిసి యూనివర్సిటీ లో జరుగుతున్న సమస్యలపై ఆయన దృష్టికి తెచ్చారు. ఫైనాన్స్ సెక్రటరీ. ప్రిన్సిపల్ సెక్రెటరీ. వారి వారి కార్యాలయంలో కలిసి యూనివర్సిటీ లో జరుగుతున్న అవకతవకలపై ఫిర్యాదు చేశారు. రాష్ట్ర సచివాలయంలో వై వి యు సంబంధించిన సమస్యలు అక్కడ అధికారులకు వివరించారు, యూనివర్సిటీలో జరుగుతున్న అవకతవకలు ఉద్యోగ నియామకాలు విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీ ఆప్కాస్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ నాయకులు వారిని కోరారు, ఏపీ జెఏసి అమరావతి పిలుపుమేరకు విజయవాడ మాకినేని బసవ పున్నయ్య ఆడిటోరియంలో జరిగిన ఏపీ ప్రభుత్వ ఉద్యోగ సేవ సంఘాల ఐక్య కార్యచరణ సమితి జరిపిన ఉద్యమ సన్నాహక సభ సమీక్షా సమావేశంలో కడప జిల్లా ఆప్కాస్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు,

## అన్న ఆశీస్సులు పొందే ఏకైక పండుగే రక్షా బంధన్!..



**వి.ఆర్.పురం,ఆగస్టు 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** అన్నాచెల్లెళ్ల అనుబందానికి ప్రతీకగా రక్షాబంధన్, గురు పౌర్ణమి రోజు వస్తుందని సోదరుడుఉన్న ప్రతీ చెల్లితో, బుట్టువైన, రక్తసంబంధమైన అన్నకు తప్పకుండా రాఖీ కట్టి, అన్న ఆశీస్సులు తీసుకుంటుందని, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు, నెలవైన ఈ గురు పౌర్ణమి రోజు, మనతెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా భారత దేశం మొత్తం జరుపుకుంటారని ఏరాష్ట్రంలో ఉన్నా చెల్లెళ్ళు వెళ్లి అన్నయ్యకు, రాఖీకట్టి ఆశీర్వాదం తీసుకోవడం ఆనవాయితీగా వస్తోంది.మండలంలో గురు పౌర్ణమి, ఘనంగా నిర్వహించారు. దేవాలయాలు, గృహాలు, పండుగ శోభను చంతరించుకోవడం విశేషం. శ్రావణమాసం మూడవ శుక్రవారం కావడంతో భక్తులు దేవాలయాల్లో పూజలు నిర్వహించిభక్తిని సాటుకున్నారు.కొందరుసుదూరప్రాంతాలనుండి వచ్చి చెల్లెళ్ళతో రాఖీ కట్టించుకున్నారు. పల్లెల్లో పండుగ వాతావరణం ఏర్పడింది. వరరామచంద్రాపురంలో స్వీట్ షాపులు, పండ్ల దుకాణాలు, రాఖీలు, విక్రయించే దుకాణాలు కలకళలాడాయి. ఏది ఏమైనా ఈ రాఖీపౌర్ణమి రక్షాబంధన్, పండుగను ఘనంగా జరుపుకున్నారు.

## వైభవంగా చెముడులంక దుర్గమ్మ వారి జాతర మహోత్సవం.



**ఆలమూరు ఆగష్టు 28(ప్రజాజ్యోతి):**ఆలమూరు మండలం చెముడులంక జాతీయ రహదారి చెంత వేంచేసి యున్న చంటి బిడ్డల తల్లి విజయ దుర్గమ్మ వారి జాతర మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. రాత్రివేళల్లో జాతర నిర్వహించడం వల్ల శాంతిభద్రతల సమస్యలు వస్తున్నందుమ పోలీసుల సూచనలు మేరకు ఆలయ కమిటీ మధ్యాహ్నం నుంచే ఈ జాతరను ప్రారంభించారు. బాణసంచా కాల్పులు, డప్పు వాయిద్యాలు,గరగ నృత్యాలు, అనేక సాంస్కృతి కార్యక్రమాలతో ఈ జాతరను ఘనంగా నిర్వహిస్తున్నారు. జాతీయ రహదారి చెంతన ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నందున హైవే అధికారులు ట్రాఫిక్ నియంత్రణకు తగు ఏర్పాట్లు చేశారు. అలాగే స్థానిక ఎసై జి.నరేష్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## వివాహ వేడుకకు హాజరైన శ్రీమతి బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె:ఆగస్టు=28 ప్రజాజ్యోతి** బనగానపల్లె మండలం నందవరం గ్రామానికి చెందిన శ్రీమతి కోవెలకుంట్ల లక్ష్మీదేవమ్మ మరియు నాగపుల్లారెడ్డి దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి

# ఒక్కసారి కమిట్ అయితే... ఊరుకునే ప్రసక్తే లేదు... ఇది పవన్ కళ్యాణ్ బ్రాండ్ భరోసా!"







**గొల్లప్రోలులో పవన్ కళ్యాణ్ 'ఆత్మీయ' దాడి... చీరల పంపిణీలో 'తగ్గేదే లే' అంటున్న జనసైనికులు!**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** రాజకీయం అంటే ఓట్లు దండుకోవడం కాదు బాబు... ఆడపడుచులకు అండగా నిలబడడం!" అనే రేంజ్ లో పిఠాపురం నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సరికొత్త ట్రెండ్ సెట్ చేశారు. రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని, 45 ఏళ్లు లోపు భర్తను కోల్పోయిన మహిళలను తన సొంత ఆడపడుచులుగా భావించి, ఒక అన్నగా వారికి ఆత్మీయ కానుకను పంపించారు.

**పార్టీల తీత లేదు... రాజకీయాల గీత లేదు... ఇక్కడ అంతా ఆత్మీయత... తగ్గేదే లే!"**

గొల్లప్రోలు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు దగ్గరుండి ఈ కార్యక్రమాన్ని నడిపించారు. జనసేన నాయకులు, వార్డ్ ఇన్‌చార్జ్‌లతో కలిసి ఒక టాస్క్ ఫోర్స్ లా రంగంలోకి దిగారు. పవన్ కళ్యాణ్ పంపిన చీరలను వార్డు ఇన్‌చార్జ్‌లకు అందించి, "ప్రతి ఇంటికీ వెళ్లాలి.ప్రతి ఆడపడుచుకీ అన్నగా పవన్ కళ్యాణ్ భరోసాను అందించాలి" అంటూ ఆర్డర్ వేశారు.నాయకులు ఇంటింటికీ వెళ్లి చీరలు పంపిణీ చేస్తుంటే, గొల్లప్రోలు మహిళల కళ్లల్లో ఆనందం చూసి విపక్షాలకు మైండ్ బ్లాక్ అవుతోంది. "అన్నగా నేను ఉన్నాను" అంటూ పవన్ కళ్యాణ్ ఇచ్చిన ఈ భరోసా ఇప్పుడు నియోజకవర్గంలో పెను సంచలనంగా మారింది. రాజకీయాలకు అతీతంగా సాగిన ఈ ఆత్మీయ బంధం చూసి స్థానికులు జేజేలు పలుకుతున్నారు. పవన్ కళ్యాణ్ ఒకసారి మాట ఇస్తే... అది శాసనం... ఇక్కడ జనసేన జెండా తగ్గేదే లే! అంటూ గొల్లప్రోలు జనసేన శ్రేణులు పండగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గొల్లప్రోలు పట్టణ జనసేన పార్టీ ఇంచార్జ్ మామిడాల సూరిబాబు గొల్లప్రోలు పట్టణ జనసేన పార్టీ వైస్ ఇన్చార్జ్ కదారి సత్యనారాయణ జనసేన నాయకులు బలిరెడ్డి గంగ బాబు బసా చిట్టి బాబు మొగిలి వీరబాబు బసా రాజా , తలారి శ్రీనివాస్, మొగలి రాజా, మేడిశెట్టి నాగమణి, వినుకొండ అమ్మాజీ, అరిపి శ్రీను, మోర్త సుధారాణి, ఆలమూరు లోవబాబు, పెకేటి బాబి, నందిపు రామకృష్ణ, నేమాల రమేష్, రెడ్డెం వీరస్వామి, చేదులూరి అర్జున్ నాయుడు, బలిరేడ్డి నాని బాబు, గండే కిరణ్, ఆకుల లోవరాజు పిడకా బాబురావు కర్రీ ఏసుబాబు, రావూరి వెంకటేష్,గుద్దటి బుజ్జి ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమం ని విజయవంతం చేశారు.

# పిఠాపురం నియోజకవర్గ వితంతు మహిళలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాఖీ కానుక

## చిత్రాడ, జగ్గయ్యచెరువులో చీరల పంపిణీ చేసిన జనసేన నాయకులు





**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం (ప్రజా జ్యోతి)** భర్తను కోల్పోయి ఒంటరిగా జీవిస్తున్న మహిళలకు సోదరుడిగా తాను ఎల్లప్పుడూ అండగా ఉన్నాననే భరోసాను డిప్యూటీ సీఎం, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ కల్పించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా నియోజకవర్గంలోని మహిళలకు ఆయన చీరలను కానుకగా పంపించి తన ఆదర్శాన్ని చాటుకున్నారని డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) కొనియాడారు. పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని 45 సంవత్సరాల లోపు ఉన్న వితంతు మహిళలకు పవన్ కళ్యాణ్ తరఫున పంపించిన చీరలను చిత్రాడ, జగ్గయ్యచెరువు తదితర ప్రాంతాల్లో జనసేన నాయకులు, వీర మహిళలు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, "మీకు అన్నగా పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ అండగా, భరోసాగా ఉంటారు" అని నాయకులు పేర్కొన్నారు.

**భావోద్వేగానికి గురైన మహిళ.. ఇల్లు కట్టిస్తానని బాబు భరోసా**

చిత్రాడలో చీర అందుకున్న ఓ ఒంటరి మహిళ ఈ సందర్భంగా తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. పవన్ కళ్యాణ్ కి రాఖీ కట్టాలని అనుకున్నామని చెప్తూ, ఆయన స్థానంలో తుమ్మల రామస్వామి (బాబు)కు ఆమె రాఖీ కట్టారు. "మీరే మా సోదరుడిగా మాకు అండగా ఉండాలి" అని కోరారు. అనంతరం తన ఇల్లు శిథిలావస్థలో ఉందని ఆమె తెలపగా.. తుమ్మల రామస్వామి తక్షణమే స్పందించారు. "నీ ఇంటి పనులు ప్రారంభించేందుకు నా వంతు సహాయం చేస్తాను తల్లి.. ఏ అవసరమొచ్చినా అండగా ఉంటాను" అని భరోసా ఇచ్చారు. దీంతో ఆమె ఆనందం వ్యక్తం చేస్తూ, జనసేన పార్టీ తరఫున తమకు అండగా నిలిచే నాయకులు ఉన్నారంటూ సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవి సూర్యప్రకాష్, ఆంధ్రప్రదేశ్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, మండల వైస్ ప్రెసిడెంట్ నిమ్మన దుర్గాప్రసాద్, గ్రామ జనసేన అధ్యక్షుడు నంద్యాల జాన్, మాజీ సర్పంచ్ కొత్తలూరు సునీత పాల్గొన్నారు. అలాగే చిత్రాడ నీటి సంఘం ప్రెసిడెంట్ బస్వా నాగసత్తులు, విద్యా కమిటీ చైర్మన్ దేశిరెడ్డి సతీష్, జనసేన పార్టీ వార్డు, బూత్ ఇన్‌చార్జిలు, వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతలూరు శ్రీ నూకంబికా అమ్మవారికి నదీ జలములతో ప్రత్యేక అభిషేకము, సామూహిక వరలక్ష్మీ వ్రతాలు.





**ఆలమూరు ఆగష్టు 28(ప్రజాజ్యోతి):**ఓం శ్రీ మాత్రే నమః శ్రీ నూకాంబికాయై నమః డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలం చింతలూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాస పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిపించడమైనది.

**నది జలములతో ప్రత్యేక అభిషేకం:**

శ్రావణ పౌర్ణమి సందర్భంగా శ్రీ అమ్మవారికి నూతనంగా ప్రవేశపెట్టిన "నది జలములతో ప్రత్యేక అభిషేకం" కార్యక్రమం వేద మంత్రోచ్ఛారణల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించబడినది.

**ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు:**

పవిత్ర శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని చింతలూరు మరియు పరిసర ప్రాంతాల నుండి విచ్చేసిన మహిళా భక్తులచే పెద్దింటి మణికుమార్ శర్మ బ్రహ్మత్వంలో ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రత మహోత్సవం కన్నులపండుగగా నిర్వహించబడింది.వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళా భక్తులందరికీ శ్రీ అమ్మవారి తీర్థప్రసాదాలతో పాటు, అమ్మవారి శేష వస్త్రంగా చీర, జాకెట్ ముక్క మరియు విశేషమైన శ్రీ వరలక్ష్మీ అమ్మవారి రూపులు ఉచితంగా బహూకరించడం జరిగినది.

**ఉచిత అన్నప్రసాద వితరణ:**

శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రతి శుక్రవారం మాదిరిగానే శ్రీ అమ్మవారి దర్శనార్థంనకు విచ్చేసిన భక్తులకు మరియు వరలక్ష్మీ వ్రతములలో పాల్గొన్న మహిళా భక్తులందరికీ దేవస్థానం తరపున శ్రద్ధతో ఉచిత అన్నప్రసాద వితరణ గావించబడింది.శ్రీ నూకాంబికా అమ్మవారి దివ్య ఆశీస్సులు, శ్రీ వరలక్ష్మీ దేవి కృపాకటాక్షాలు భక్తులందరిపై ఎల్లవేళలా ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నట్లు కార్యనిర్వాహణాధికారి, చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు అన్నారు.

## ఆకుల వారి ఓణి ఫంక్షన్ లో పాల్గొన్న డాక్టర్ చల్లా.



**ఆలమూరు ఆగష్టు 28(ప్రజాజ్యోతి):**మండల కేంద్రం ఆలమూరు పసుపులేటి వారి గూడెంలో జరిగిన ఆకుల దుర్గారావు, అరుణ దంపతుల కుమార్తె,తాతయ్య అమ్మమ్మ మానేపల్లి శ్రీను, సత్యవతి దంపతుల చేతులు మీదుగా చిరంజీవి జ్యోతిప్రియ ఓణి ఫంక్షన్ అత్యంత వైభవంగా, ఘనంగా జరిగినది. ఈ వేడుకలో పాల్గొని చిన్నారి జ్యోతిప్రియ ను ఆశీర్వదించి, దీవించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు,వాణి దంపతులు.ఈ కార్యక్రమంలో ఆకుల సూర్యనారాయణ, రత్నం, ఆచంట సాయి,లక్ష్మి, దేగల రాధ, తోలేటి గోపాలకృష్ణ, కామాక్షి,పాలంగి నాగదేవి,పైడికొండల బాబి, పైడికొండల వెంకటేష్, చిన్నం సాయి,కొమ్మిశెట్టి సుధీర్, టేకి శివగణేష్,చల్లా సందీప్, మానేపల్లి సతీష్,మానేపల్లి దుర్గారావు,షేక్ వల్లి,కొరిపెల్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

## పి4తో ఆదాయ వృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి – సీఎం చంద్రబాబు

## నియోజకవర్గాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలి – కలెక్టర్




**బాపట్ల ఆగస్టు 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పేదరికాన్ని తగ్గించి ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టడమే ప్రభుత్వ ఉద్దేశమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పి4, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ అమలు తీరుపై శుక్రవారం అమరావతి నుంచి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, విజన్ యూనిట్ సభ్యులతో నిర్వహించిన వీక్షణ సమావేశంలో ఆయన మాట్లాడారు. బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రజల తలసరి ఆదాయం పెరిగేలా, కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం సూచించారు. సంపద పెరిగినప్పుడే పేదరికాన్ని సమర్థవంతంగా అధిగమించగలమని పేర్కొన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణతో పాటు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని అన్నారు. విజన్2047 లక్ష్యాల సాధనలో భాగంగా ఏర్పాటు చేసిన స్వర్ణ నియోజకవర్గ విజన్ యూనిట్లను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. స్థానిక సమస్యలను గుర్తించి, వాటికి సృజనాత్మక పరిష్కారాలు చూపాలని అన్నారు. వ్యవసాయ రంగంలో ఉద్యాన పంటలకు ప్రాధాన్యత పెంచడం ద్వారా తక్కువ పెట్టుబడితో రైతులకు మెరుగైన ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పచ్చదనం పెంపుతో పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.సీఎం వీక్షణ సమావేశం అనంతరం కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ అధికారులతో సమీక్షించారు. అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో పేద కుటుంబాల అభివృద్ధికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించి, అవసరమైన కార్యాచరణ రూపొందించాలని సూచించారు గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా శాఖల వారీగా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. కుటుంబాల స్థితిగతులను మెరుగుపరిచేలా సమగ్ర ప్రణాళిక రూపొందించి, దాని అమలును నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో సీపీఓ షాలేము రాజు, డీఆర్‌డీఏ పీడీ బి.సింగయ్య, మెప్మా పీడీ ఆనంద సత్యపాల్, స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా ఇన్‌చార్జి అధికారి రాజేష్, కోఆర్డినేటర్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



అమ్మ పలికిన మాటల్లో తెలుగు
నాన్న నేర్పిన నడకల్లో తెలుగు

నన్నయ కలంలో వెలిగిన తెలుగు
తిక్కన పద్యంతో మెరిసిన తెలుగు
వేమన ఆటవెలదులు కురిసిన తెలుగు
శ్రీనాథ సీసాల్లో నిండిన తెలుగు

పోతన భాగవతంలో చిగురించే తెలుగు
పెద్దన మనుచరిత్రను చిలికిన తెలుగు
గోపన్న సంగీతాల్లో గర్వమైన తెలుగు
తాళ్ళపాక కీర్తనలతో ఊపిరైన తెలుగు

శ్రీశ్రీ సాహిత్యాల్లో ప్రభవించే తెలుగు
గురజాడ కావ్యాలలో ప్రవహించే తెలుగు
దేవులపల్లి అమృతవీణలో గుబాళించే తెలుగు
దాశరథి నిజాం పాలనపై గురి పెట్టిన తెలుగు

మొల్ల రామాయణంలో పల్లవించే తెలుగు
రంగనాయకమ్మ కృతులలో పరవశించే తెలుగు
పల్లెపాటలతో పరిమళమైన తెలుగు
పద్య పాదాలలో ప్రాసలైన తెలుగు

ఇదే మన తెలుగు....ఇదే మన తెలుగు.....
చెన్న బసవ
తెలుగు పండితులు
జిల్లా పరిషత్ హైస్కూల్ నెరణికి

## కృష్ణవేణి స్కూల్లో ఘనంగా రక్షాబంధన్ సంబరాలు





**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి పట్టణంలో గల కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కారస్పాండెంట్ ఆర్. అనురాధ రెడ్డి మాట్లాడుతూ రక్షా బంధన్ (రాఖీ పౌర్ణమి) అనేది అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల మధ్య ఉండే పవిత్రమైన బంధానికి,నిరంతర ప్రేమకు ప్రతీకగా జరుపుకునే గొప్ప భారతీయ పండుగని, శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున ఈ పండుగను దేశవ్యాప్తంగా ఎంతో వైభవంగా జరుపుకుంటారని, 'రక్షా' అంటే రక్షణ, 'బంధన్' అంటే కట్టడం. అన్నకు రాఖీ కట్టడం ద్వారా, అతను తనను జీవితాంతం అన్ని కష్టాల నుండి రక్షిస్తాడనే నమ్మకం సోదరిలో కలుగుతుంది. సోదరుడు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని సోదరి మనస్ఫూర్తిగా కోరుకునే పవిత్రమైన రోజు ఇదని ఈ పండుగ యొక్క ముఖ్య విశేషాలను పిల్లలకు వివరించారు. అనంతరం చిన్నారులు రాఖీలు కడుతూ మిఠాయిలు తినిపించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆర్.అనురాధ రెడ్డి మరియు ఇన్చార్జ్ శశికళ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వీరభద్రేశ్వర స్వామి పూజకు ఈబీజీ గోవింద్ గౌడ్‌కు ఆహ్వానం

### పెద్దహ్యాట గ్రామస్తులు, ఆలయ అర్చకుల ఆత్మీయ ఆహ్వానం



**హోళగుంద, ఆగస్టు 28, ప్రజా జ్యోతి న్యూస్ –** గ్రామంలో ఈ నెల 31వ తేదీన నిర్వహించనున్న శ్రీ వీరభద్రేశ్వర స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్‌ను పెద్దహ్యాట గ్రామస్తులు, ఆలయ అర్చకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పంపయ స్వామి, మలయ్య, వీరేష్, రాము, తిరుపతి, బసవ, రామ తదితరులు ఈబీజీ గోవింద్ గౌడ్‌ను కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమానికి తప్పక హాజరై, స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.గ్రామస్తులు, ఆలయ అర్చకులు అందించిన ఆత్మీయ ఆహ్వానాన్ని ఈబీజీ గోవింద్ గౌడ్ సంతోషంగా స్వీకరించారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలు, సంప్రదాయాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. గ్రామంలో నిర్వహించే దేవాలయ పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఈ నెల 31న జరిగే శ్రీ వీరభద్రేశ్వర స్వామివారి ప్రత్యేక పూజకు తప్పక హాజరవుతానని హామీ ఇచ్చారు.శ్రీ వీరభద్రేశ్వర స్వామివారి కృపాకటాక్షాలతో పెద్దహ్యాట గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని ఈబీజీ గోవింద్ గౌడ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దహ్యాట గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

# పిట్టలవానిపాలెంలో ప్రజా దర్బార్

### అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, జేసీ భావన వశిష్ట

**బాపట్ల ఆగస్టు 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటికి పరిష్కారం చూపే లక్ష్యంతో పిట్టలవానిపాలెం మండల కేంద్రంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు చేపట్టిన ఒక నెల,ఒక నియోజకవర్గం,నాలుగు పర్యటనలు కార్యక్రమంలో భాగంగా ఎండీవో కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట పాల్గొన్నారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలతో ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు సమర్పించిన అర్జీలను స్వీకరించి, ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చించారు. భూ సమస్యలు, ఇళ్ల స్థలాలు, సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు తదితర అంశాలపై వచ్చిన వినతులను అధికారులు నిబంధనల మేరకు పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా క్షేత్రస్థాయిలోనే వారి వద్దకు వెళ్లి అర్జీలు స్వీకరిస్తున్నామని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తెలిపారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన ప్రతి అర్జీని అధికారులు బాధ్యతగా పరిశీలించి, పరిష్కారం జరిగే వరకు పర్యవేక్షించాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే సమస్యలను మరింత వేగంగా పరిష్కరించవచ్చున్నారు అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, అర్హత కలిగిన సమస్యలకు నిబంధనల ప్రకారం పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో హరికుమార్ తో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గంలోని వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.




## మాధురి స్కూల్లో శ్రీ సరస్వతీ దేవి పుస్తకోత్సవం




**శంఖవరం, ఆగస్టు 29, (ప్రజా జ్యోతి న్యూస్)** శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలోని మాధురి విద్యాలయంలో శ్రీ సరస్వతీ దేవి పుస్తకోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాధురి విద్యాసంస్థ కరస్పాండెంట్ కడారి తమ్మీనాయుడు డైరెక్టర్ కడారి సీతాదేవి, పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు జ్ఞానాన్ని సంపాదించి మంచి విలువలతో సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్య యొక్క ప్రాముఖ్యత, జ్ఞానం, క్రమశిక్షణ, సంస్కారం గురించి విద్యార్థులకు వివరించారు. పూజా కార్యక్రమం అనంతరం విద్యార్థులకు ప్రసాదం పంపిణీ చేశారు. భక్తి, ఆనందం, విద్యాభ్యాస వాతావరణం నడుమ సరస్వతీ పూజ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు మాధురి విద్యాలయ ప్రిన్సిపాల్ అచ్యుతరామనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా ప్రతిభ పురస్కారాలకు రామనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఎంపిక



**చెన్నూరు, ఆగస్టు ,28,**కడప జిల్లా క్రీడా ప్రతిభ పురస్కారాలకు రామనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరిచినందుకు పురస్కారాలు అందుకుంటున్నారు, హాకీ మాంత్రికుడు శ్రీ ద్యాన్ చంద్ గారి పుట్టినరోజు సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని ప్రతీ ఏడాది ఆగష్టు 29 న నిర్వహిస్తారు.ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతీ జిల్లాకు 5 స్కూల్ లను ఎస్ జి ఎఫ్ లో వారి పాఠశాల సాధించిన పాయింట్స్ ఆధారంగా క్రీడా ప్రతిభ పురస్కారాలతో సన్మానిస్తారు. వైస్సార్ కడప జిల్లాలో చెన్నూరు మండలం రామనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలఎంపిక అయినది. విద్యార్థులు రాష్ట్రస్థాయి జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు అవార్డులు అందుకుంటారు, అవార్డుల ప్రధాన ఉత్సవం శనివారం సాయంత్రం మూడు గంటలకు కడప డిఇఓ సభా భవనంలో నిర్వహిస్తారు,ఈ కార్యక్రమానికి రామనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పి గణేష్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి ఉమామహేశ్వరి పాల్గొంటారు,

## పోలవరం నిర్వాసితులకు సమస్యల పరిస్కారం కోసం!..



**వి.ఆర్. పురం, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** పోలవరంప్రాజెక్టు ముంపు బాధితుల సమస్యల పరిస్కారం కోసం, వరరామచంద్రాపురం,మండల చిన్నమట్టపల్లి పంచాయతీ, గుండుగూడెం, గ్రామంలో, గ్రామసభజరిగిందని,ఎస్.డి.సి,ఆంజనేయులు,వివరించారు.శుక్రవారం ఈసందర్భంగా ప్రాజెక్ట్ అధికారి ఎస్.డి.సి, డి.ఈ.ఓ,ఎ జే.ఈ,మాట్లాడుతూ, పోలవరం, ప్రధాన సమస్యల మీద అడగడం జరిగిందని, దానికి గుండుగూడెం గ్రామస్తులు తిమ్మాపురంలో, ల్యాండ్"టూ" ల్యాండ్, కాలనీ తిమ్మాపురంలో కల్పించాలని, ప్రాజెక్ట్ అధికారులను కోరారని తెలిపారు. కార్యక్రమంలో గుండుగూడెం,గ్రామస్తులు మాజీసర్పంచ్ పిట్ట రామారావు, పీసా ఉప అద్యక్షుడు కోటం జయరాజు, పాయం సత్యనారాయణ, సోడి రామారావు, సవలం దుర్గాప్రసాద్, ఉయక లక్ష్మణరావు, కుంజరామారావు,కట్టి రామారావు, మడివి బాలరాజు, సోడి విజయ్,కోటం వెంకటేష్, రాముడు, కొర్రి సత్యనారాయణ, మహిళలు, సోడి వెంకమ్మ,పాయం పాపమ్మ, కోడి బూబమ్మ,కోటం వెంకటమ్మ, పైట లక్ష్మి,సోడి చంద్రమ్మ,కుంజ చిన్నక్క,గ్రామస్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జొన్నాడ గ్రామంలో వినూత్నంగా రక్షా బంధన్ వేడుక.

**ఆలమూరు ఆగష్టు 28(ప్రజాజ్యోతి):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం జొన్నాడ గ్రామంలో రక్షా బంధన్ వేడుక వినూత్నంగా జరిగింది. చిటికెన బాపిరాజు కుటుంబ సభ్యులు తమ పెంపుడు శునకాన్ని కుటుంబ సభ్యునిగా భావిస్తూ ప్రత్యేకంగా రక్షా బంధన్ వేడుకలు నిర్వహించారు. అనంతరం శునకానికి తిలకం దిద్ది, రాఖీ కట్టి తమ ప్రేమాభిమానాలు చాటుకున్నారు. రాఖీ పౌర్ణమి వేడుకలను కొందరు సమాజంలో భిన్నమైన రీతిలో, వినూత్నంగా జరుపుకుంటున్నారు. సాధారణంగా సోదరులకు రాఖీ కట్టే ఆనవాయితీకి భిన్నంగా శునకానికి రాఖీ కట్టి తమ ప్రేమాభిమానాలను చాటుకున్నారు.



# మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం

**గంజాయి రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలి**

**– కలెక్టర్ వినోద్‌కుమార్**



**బాపట్ల ఆగస్టు 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగానికి పూర్తిగా అడ్డుకట్ట వేసి గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ అధికారులను ఆదేశించారు. జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో యువత, విద్యార్థులపై మాదకద్రవ్యాల ప్రభావం పడకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన నార్కోటిక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ సమీక్షించారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై నిఘా పెంచడంతో పాటు అనుమానాస్పద ప్రాంతాల్లో నిరంతరం తనిఖీలు నిర్వహించాలని సూచించారు. వివిధ శాఖల మధ్య సమాచార మార్పిడి, సమన్వయం మరింత పటిష్టంగా ఉండాలని తెలిపారు.పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థలతో పాటు బహిరంగ ప్రదేశాల్లో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా ముందస్తు అవగాహన కల్పించడంతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను కూడా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని అన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం ప్రజల దృష్టికి వస్తే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1972కు సమాచారం అందించాలని కలెక్టర్ కోరారు. పోలీసు, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, విద్య, రవాణా తదితర శాఖలు కలిసికట్టుగా పనిచేస్తే మాదకద్రవ్యాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు.సమావేశంలో అదనపు ఎస్పీ సుధాకర్, చీరాల డీఎస్పీ మొయిద్దీన్, బాపట్ల డీఎస్పీ చంద్రమౌళి, రేపల్లె డీఎస్పీ అజీజ్, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాససింగ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పద్మావతి, జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావం.. దెబ్బతిన్న పత్తి, కంది పంటల పరిశీలించిన శాస్త్రవేత్తలు



**కల్లూరు, ఆగస్ట్ 28(ప్రజాజ్యోతి ):**మండలంలోని చిన్నకోటాల, పెద్దకోటాల, కే.మార్కాపురం గ్రామాల్లో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావానికి గురైన పత్తి, కంది పంటలను ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులు డీన్ డాక్టర్ డి. సంపత్ కుమార్, డాక్టర్ వి. జయలక్ష్మి, డాక్టర్ కె. రాఘవేంద్ర చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 60 రోజులుగా వర్షాలు లేకపోవడంతో పత్తి, కంది పంటల్లో ఎదుగుదల లోపం, వాడిపోవడం, పూత, కాత తగ్గడం వంటి లక్షణాలను గుర్తించారు. పంట పరిస్థితిని బట్టి 19:19:19, బోరాన్ పిచికారీ చేయాలని, తీవ్రంగా దెబ్బతిన్న పంటల స్థానంలో వర్షాలు కురిస్తే ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమం లో శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొండపేటలో శ్రీ బలరామ పూర్ణిమ మహోత్సవం

**నగర సంకీర్తన వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాది మంది ఇస్కాన్ భక్తులు**



**చెన్నూరు , ఆగస్టు ,28,**చెన్నూరు మండలం కొండపేట రామాలయం వేదికగా శుక్రవారం శ్రీ బలరామ పూర్ణిమ మహోత్సవంలో భాగంగా ఉదయం శ్రీకృష్ణ మందిరం, రామ మందిరంలో ఇస్కాన్ భక్తులు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు, సాయంత్రం 4: 40 నిమిషాలకు వందలాది మంది ఇస్కాన్ భక్తులచే నగర సంకీర్తన కొండపేట పురవీధుల గుండా సాగింది, శ్రీకృష్ణ మందిరం దగ్గర నుంచి హరే రామ హరే కృష్ణ కీర్తనలు పాడుతూ పురవీధుల గుండా ప్రధాన రామాలయం వరకు కొనసాగింది, రామాలయం వేదికగా బలరామకృష్ణ లను మంటప మందిరంగా ఏర్పాటుచేసి విగ్రహాలను ఉంచారు, వందలాదిమంది భక్తులు మందిర ఆవరణంలో ఆసీనులుగా సాయంత్రం6:00 గంటలకు శ్రీ శ్రీ కృష్ణ బలరాముల దివ్య దర్శనం, హరే నామ సంకీర్తన నిర్వహించారు, ఇస్కాన్ భక్తులచే సాయంత్రం6:50 నిమిషాలకు మహా శంఖాభిషేకం, మహా పుష్పాభిషేకం, మహా హారతి నిర్వహించారు, ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ నిర్వహిస్తారు, రాత్రి 7:20 నిమిషాలకు నాటక ప్రదర్శన భగవద్గీత ప్రవచనం నిర్వహించారు, సాయంత్రం 6:20 నిమిషముల నుండి మహా అన్న ప్రసాద వితరణ వేలాదిమంది భక్తులకు అందించారు, ఈ కార్యక్రమానికి వేలాదిమంది భక్తులు హాజరయ్యారు,చెన్నూరు కాజీపేట మైదుకూరు కడప కమలాపురం ప్రొద్దుటూరు ప్రాంతాల నుంచి ఇస్కాన్ భక్తులు భారీగా తరలివచ్చారు,

## విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు

**బషీర్‌బాగ్ అమరవీరులకు సీపీఎం ఘన నివాళి**




**బాపట్ల ఆగస్టు 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** విద్యుత్ రంగంలో ప్రజలపై భారాలు మోపే విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య పిలుపునిచ్చారు. బషీర్‌బాగ్ విద్యుత్ పోరాట వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం బాపట్ల పాత బస్టాండ్ సెంటర్‌లో సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నివాళుల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ. విద్యుత్ చార్జీల పెంపు, విద్యుత్ రంగ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలు ప్రజా ప్రయోజనాల పరిరక్షణకు నిదర్శనంగా నిలిచాయని అన్నారు. ప్రస్తుతం స్మార్ట్ మీటర్ల పేరుతో వినియోగదారులపై అదనపు ఆర్థిక భారం పడే విధానాలను ప్రభుత్వం పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు.ప్రజలకు చౌకగా, నాణ్యమైన విద్యుత్ అందించాల్సిన ప్రభుత్వాలు విద్యుత్ రంగాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించే చర్యలకు దూరంగా ఉండాలని కోరారు. ప్రజాధనాన్ని ప్రైవేటు సంస్థలకు మళ్లించే విధానాలను నిలిపివేయాలని, విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలని అన్నారు.2000 ఆగస్టు 28న బషీర్‌బాగ్‌లో జరిగిన విద్యుత్ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన సత్తెనపల్లి రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డిల త్యాగాలను ఈ సందర్భంగా సీపీఎం నాయకులు స్మరించుకున్నారు. వారి పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమించాలని గంగయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ నాయకులు కొండయ్య, సీనియర్ నాయకులు కె. నాగేశ్వరరావు, భాస్కరరావు, ఎన్.కోటేశ్వరరావు, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బుచ్చిరాజు, సీపీఎం పట్టణ నాయకులు కె. శరత్, జి. మణిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## కౌతాళం మండలంలో పలు కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి



**కౌతాళం,ఆగష్టు 28 ప్రజా జ్యోతి** శుక్రవారం రోజున కౌతాళం మండలం నందు కౌతాళం వాస్తవ్యులు ఈడిగ రామ్మూర్తి గౌడ్ మనవడు వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో సాగాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.మరియు ఈడిగి రామ్మూర్తి గౌడ్ కొత్తగా నాగప్ప కట్ట నిర్మించిన నాగప్ప కట్టకు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే కుంటనహాల్ మాజీ సర్పంచ్ శివరామ్ నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద ఆచారి,బదినేహాల్ కో-ఆప్షన్ మెంబర్ మాబుసాబు, ఎమ్మెల్యే పిఏ వెంకటరామిరెడ్డి, ఎంపీపీ అమ్రేష్, వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి,నదిచాగి రామన్న గౌడ్, కౌతాళం మాజీ సర్పంచ్ పాల్ దినకర్, ఉప సర్పంచ్ సక్రి తిక్కయ్య,అవతారం, వడ్డే రాముడు, కుంబళనూరు అనిల్ కుమార్, ఆదినారాయణ రెడ్డి, రామకృష్ణ,సక్రిశ్రీరామ్, బెస్తా మత్రిస్వామి, చూడి లక్ష్మన్న, బాపురం జైపాల్, సమ్మద్, ఎంపీటీసీ మూకన్న మరియు సోషల్ మీడియా మండల కన్వీనర్ ఖాదర్ లింగ మరియు ఈడిగ రామ్మూర్తి కుటుంబసభ్యులు మరియు కుంటనహల్ మాజి సర్పంచ్ శివరామి కుటుంబ సభ్యులు వివిధ సర్పంచులు మండల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగినది.

## దుర్గాడ శివాలయంలో వైభవంగా శ్రావణ పూర్ణిమ వేడుకలు.. స్వామివారికి రక్షాబంధన అలంకరణ!





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** దుర్గాడ గ్రామ శివాలయంలో స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాల 50 సంవత్సరాలు) సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఆలయంలో రికార్డు స్థాయిలో భజనలు జరుగుతున్న శుభ సమయాన.. శ్రావణ పూర్ణిమ, శుక్రవారం పురస్కరించుకుని శ్రీ పంచాయతన సమేత శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఉదయం ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరుల ఆధ్వర్యంలో ఉమారామలింగేశ్వర స్వామికి సుగంధ ద్రవ్యాలతో ఘనంగా అభిషేకం చేశారు. రక్షాబంధనం సందర్భంగా మహిళా భక్తులు సమర్పించిన రాఖీలను పరమేశ్వరుడికి అలంకరించారు. అనంతరం శ్రీ లలితా దేవి అమ్మవారికి ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించి, నూతన వస్త్రములతో విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చనలు చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ సేవా సభ్యులు మాట్లాడుతూ.. రాఖీ పౌర్ణమి వేళ ఆ పరమేశ్వరుడే మనందరికీ రక్ష అని, ఆయనే సర్వ జగద్రక్షకుడని కొనియాడారు. భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన రాఖీలను స్వామివారికి అలంకరించినట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కలెక్టర్ దంపతులకు రాఖీ కట్టిన రెడ్‌క్రాస్ మహిళా సేవాదళ సభ్యులు



**బాపట్ల ఆగస్టు 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రక్షాబంధన్ సందర్భంగా బాపట్ల జిల్లా రెడ్‌క్రాస్ మహిళా సేవాదళ సభ్యులు శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు మహిళా సేవాదళ సభ్యులు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ దంపతులను నూతన వస్త్రాలతో సత్కరించారు. రక్షాబంధన్ పర్వదినం సోదరభావం, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ మహిళా సేవాదళ సభ్యులు పాల్గొన్నారు.

## గుప్తనిధుల కోసం తవ్వకాలు

**– ముగ్గురి అరెస్ట్,**

**– మూడు బైకులు, ఒక కారు స్వాధీనం**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగష్టు 28 (ప్రజా జ్యోతి)** లంకమల అటవీ ప్రాంతంలో గుప్తనిధుల తవ్వకాలు కలకలం రేపిన ఘటన బద్వేల్ మండలం కొత్తచెరువు గ్రామ సమీపంలో అటవీ ప్రాంతంలో జరిగింది. శుక్రవారం బద్వేల్ అటవీ శాఖ కార్యాలయం నందు బద్వేల్ రూరల్ సిఐ కృష్ణయ్య తో కలిసి బద్వేల్ ఎఫ్ఆర్ఓ నయూమ్ అలీ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ బద్వేల్ మండలం కొత్తచెరువు గ్రామ సమీపంలోని నీలబండ సెల ప్రాంతంలో గుప్త నిధుల కోసం గుర్తుతెలియని వ్యక్తులు తవ్వకాలు జరుపుతున్నట్లు సమాచారం రావడంతో ఫారెస్ట్ సిబ్బందిని ఆ ప్రాంతానికి పంపడం జరిగిందని , వీరిని చూసి గుప్త నిధులు తవ్వకాలు జరుపుకున్న వారు తప్పించుకొనుటకు ప్రయత్నించారని వారిలో ముగ్గురిని పట్టుకున్నారన్నారు. మిగిలిన వారు తప్పించుకోవడం జరిగిందన్నారు. మూడు బైకులు ,ఒక కారు, తవ్వకాలకు ఉపయోగించిన వస్తువులు స్వాధీనం చేసుకున్నామన్నారు. సిద్ధవటం మండలం ఎస్.రాజంపేట కు చెందిన మనోజ్ కుమార్, తిరుపతికి చెందిన వెంకటాద్రి, రాయచోటికి చెందిన శివకుమార్ లను పట్టుకోవడం జరిగిందన్నారు. అరెస్ట్ చేసిన వారిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్ కు పంపడం జరుగుతుందన్నారు.తప్పించుకున్న వారికోసం బద్వేల్ రూరల్ పోలీసుల సహాయంతో వారిని కూడా పట్టుకోవడం జరుగుతుందన్నారు.గుప్త నిధులు ఉన్నాయని అపోహలు మాత్రమేనని, అటువంటివి నమ్మొద్దని అనుమతి లేకుండా అడవిలోకెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ నయుమ్ అలీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పెద్దయ్య, ఎఫ్.బి.ఓలు సుంకయ్య, బాల చెన్నయ్య, రాజేశ్వర్ రెడ్డి, ప్రొటెక్షన్ వాచర్ లు పాల్గొన్నారు.

## శంఖవరంలో సత్య విజయ దుర్గ అమ్మవారి ఆలయ పూజా కార్యక్రమాలు..

**ధర్మకర్త : కారుకొండ శ్రీను..**





**శంఖవరం, ఆగస్టు 29, (ప్రజాజ్యోతి న్యూస్)** శంఖవరంలోని కృష్ణాలయం వీధిలో నూతనంగా నిర్మించిన శ్రీ సత్య విజయదుర్గ భవాని ఆలయంలో ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.కాజులూరు మండలం దుగ్గుదురు గ్రామానికి చెందిన బ్రహ్మశ్రీ పూజ్యం నాగేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుంచి భూత బలి, యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వరార్చన, అఖండ దీపారాధన, గోపూజ, గురుపూజ నిర్వహించారు. సాయంత్రం అగ్ని ప్రతిష్టాపనం, బేరి పూజ, బలి ప్రధానం, నీరాజన మంత్రపుష్పాలతో పూజలను ముగించారు.ఈనెల 30వ తేదీ ఉదయం 10.55 గంటలకు అమ్మవారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం వైభవంగా జరుగుతుందని, ఆ రోజు మహా అన్నదానం ఉంటుందని, అదే రోజు సాయంత్రం 7 గంటలకు మండపం వారిచే కోలాటం భజనలు ఉంటాయని ఆలయ ధర్మకర్తలు కారుకొండ శ్రీను, గంగాభవాని దంపతులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా మరియు నాయకులు హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొల్లుబోయిన సురేష్, బొట్టా గోపీ, మురుకుర్తి సత్తిబాబు తదితర గ్రామ భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు టెట్ నిబంధన రద్దు చేయాలి

--ప్రత్తిపాడులో యూటీఎఫ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ..

--అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా



**కాకినాడ జిల్లా ఆగస్టు 28( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** పాతికేళ్లుగా సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ (ఉపాధ్యాయ అర్హత పరీక్ష) నిబంధనను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ప్రత్తిపాడులో బైక్ ర్యాలీ,ధర్నా నిర్వహించారు.ప్రత్తిపాడు,ఏలేశ్వరం,శంఖవరం,కిర్లంపూడి మండలాలకు చెందిన యూటీఎఫ్ నాయకులు,ఉపాధ్యాయులు స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద నుంచి బైక్ ర్యాలీ ప్రారంభించారు.పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ కొనసాగింది.అనంతరం అంబేద్కర్ కళామందిర్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు.పాతికేళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న వారికి మళ్లీ టెట్ రాయాలనే నిబంధనను విధించడం సరికాదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఉపాధ్యాయుల అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని టెట్ నిబంధన నుంచి మినహాయింపు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు వీవీ రమణ, జట్ల సోమరాజు,తోట సీతారామయ్య, మండల శాఖల అధ్యక్షులు కోడి శ్రీనివాసరావు, ఏ ఆదివిష్ణు, ఎన్ రమణ, పీఎస్ఎస్ చంటిబాబు, నాయకులు ఎం వి రమణ, జీఎస్ ప్రసాద్‌బాబు, డీఎల్ఎన్ఆర్ డీఎల్ ఈశ్వరుడు,సీహెచ్ఎల్ గణేష్, ఎస్వీ సూర్యనారాయణ,కె రోహిణి తదితరులు పాల్గొన్నారు.

## నందవరంలో పీజీఆర్ఎస్.. 101 ఫిర్యాదులు!



**నందవరం, ఆగస్ట్ 28(ప్రజా జ్యోతి ):** మండల కేంద్రం వెలుగు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ హాజరై, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆలస్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారుల కు ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 101 ఫిర్యాదులు స్వీకరించగా అందులో అత్యధికంగా 61 రెవెన్యూ సంబంధించినవి ఉన్నాయని తెలిపారు.

## ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపకులపతికి పీహెచ్‌డీ అవార్డు ప్రొసీడింగ్స్ అందజేత


- ఇండో--లెవాంటైన్ వాణిజ్యంపై పురావస్తు పరిశోధనకు డాక్టరేట్



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపకులపతి జి.డి. సునీల్ కుమార్ కు పీహెచ్‌డీ అవార్డు ప్రొసీడింగ్స్‌ను అందజేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని చరిత్ర మరియు పురావస్తు శాస్త్ర విభాగంలో ఆయన చేపట్టిన పరిశోధనకు గుర్తింపుగా ఈ అవార్డు ప్రొసీడింగ్స్ అందుకున్నారు.సునీల్ కుమార్ మే 2022లో ఆంధ్ర విశ్వవిద్యాలయం లోని చరిత్ర మరియు పురావస్తు శాస్త్ర విభాగంలో పీహెచ్‌డీకి నమోదు చేసుకున్నారు. పురావస్తు శాస్త్ర రంగంలో పరిశోధన చేపట్టి "లేట్ బ్రాంజ్ ఏజ్ మరియు ఎర్లీ ఐరన్ ఏజ్ కాలంలో ఇండో--లెవాంటైన్ వాణిజ్యం: ఒక పురావస్తు అధ్యయనం" అనే అంశంపై తన పరిశోధనను పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో పరిశోధనా సంచాలకులు ,పొందూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, మాజీ చరిత్ర, పురావస్తు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సి.హెచ్ మధుసూదన రావు, ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జలాది రవి, చరిత్ర మరియు పురావస్తు శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ జాగ్ర అప్పారావు పాల్గొన్నారు.

## మీ ఓటు - మీ హక్కు-అదే మీ ఆయుధం

**:-18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును అప్లై చేసుకోవాలి... వైసీపీ మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద ఆచారి**



**కౌతాళం,ఆగస్టు 28 ప్రజాజ్యోతి** కౌతాళం మండలం గ్రామ ప్రజలకు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దేశాయ్ ప్రహల్లాద్ ఆచారి తెలియజేయడం ఏమనగా ఓటు అనేది ఒక వజ్రాయుధం లాంటిది అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ మీ సమీప గ్రామ - వార్డు సచివాలయం బిఎల్వోలు ద్వారా ఆగస్టు 31 లోపు ఓటర్ కార్డు అప్లై చేయవలసిందిగా గ్రామ ప్రజలను కోరడమైనది.

# వ్యవసాయమే జీవన ఆధారంగా బ్రతుకుతున్నాం

- ప్రభుత్వమే భూములను లాక్కుంటే మేమెలా బ్రతికేది
- నడిమివలస , గదబపాలెం కొండ రైతులు ఆవేదన
- సుమారు 202 ఎకరాలను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న ప్రభుత్వం
- కొండ భూముల పరిరక్షణకు రైతుల ధర్నా
- పరిశ్రమల ఏర్పాటుకు సెంటు భూమి కూడా ఇవ్వం
- పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకొని వైనం
- వ్యవసాయ భూములను కాపాడేలా చర్యలు తీసుకోవాలి
- ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
- లేనియెడల జాతీయ స్థాయిలో ఉద్యమం తప్పదు







**జి సిగడాం ప్రజాజ్యోతి న్యూస్:** వ్యవసాయ భూముల పరిరక్షణ కోసం నడిమవలస,గదబపాలెం కొండ రైతులు గళమెత్తారు.. తమ జీవనాధారమైన భూములను పరిశ్రమల పేరుతో కోల్పోయే పరిస్థితి రాకూడదంటూ ఆందోళన బాట పట్టారు. జి సిగడాం మండలం నడిమివలస, గదబపాలెం గ్రామాలకు చెందిన రైతులు, గ్రామస్తులు శుక్రవారం నాడు స్తానిక సచివాలయం వద్ద ధర్నా చేపట్టారు.పరిశ్రమల ఏర్పాటుకు వ్యవసాయ భూములను సేకరించడాన్ని వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నడిమివలస గదబపాలెం కొండ భూముల రక్షణ కమిటీ అద్యక్షులు ఇజ్జురోతు రమేష్ , అఖిల భారత రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంకల మాధవ రావు మాట్లాడుతూ 1979 – 80 కాలంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పట్టాలను అందజేసిందన్నారు. నాటి నుండి నేటి వరకు సుమారు 360 ఎకరాలలో జీడి ,మామిడి మొదలగు పంటలతో పాటు పోడు వ్యవసాయం చేస్తున్నారన్నారు. గ్రామ సమీపంలో ఉన్న ఈ కొండలో సుమారు 202 ఎకరాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తోందన్నారు. ఈ కొండలో ఏ.పి. ఐ. ఐ.సి పరిశ్రమ వాడగా ఏర్పాటు చేసేందు కు ప్రభుత్వం సన్నాహాలు చేస్తూ రైతులకు తెలియజేకుండా అధికారులు రీసర్వే నిర్వహించారు. దీంతో ఇక్కడి రైతులంతా భూమిని నమ్ముకుని ఎన్నో ఏళ్లుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఆ భూములను కోల్పోతే రైతు కుటుంబాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వమే భూములు కేటాయించడం దారుణమన్నారు.. నీరు సౌకర్యం పుష్కలంగా లక్ష మూగజీ వాలు ఆవాసంగా ఉన్న ఇటువంటి పచ్చని ప్రకృతితో కూడిన ఈ ప్రాంతంలో పరిశ్రమల పేరుతో భూములు లాక్కొని రైతుకు ఉన్న ఉపాధిని దూరం చేయడం సరికాదన్నారు. నారాయణ పురం నుండి ఏటి బట్టి ద్వారా ఇంతవరకు సాగునీరు ఎందుకు ఇవ్వలేకపోయారని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. అభివృద్ధి అంటే రైతులు పండించే పంటలకు సాగునీరు మౌలిక సౌకర్యాలు కల్పించాలని రుణమాఫీ చేసి వ్యవసాయానికి పెట్టుబడులు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని చూస్తే తమ భూములను కాపాడుకునేందుకు గ్రామస్తులంతా ఐక్యం గా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.ఇప్పటికే ఈ అంశంపై అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తమ సమస్యకు పరిష్కారం లభించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని , వ్యవసాయ భూములను కాపాడేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న కుటుంబాలకు భూములే ఆధారమని ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ఉద్యమాన్ని జాతీయ స్థాయిలో ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ కార్యదర్శి వంకల గణపతి గోవిందు చింతలూరి మధు ,గవర జగదీష్ ,గవర అప్పలనాయుడు , బాలి సత్యం , వెలగాడ రవి, ఎల్సీ గణపతి బాలి తవుడు ,ఎడ్ల గౌరీ నాయుడు ఇడదాసుల జగదీష్ కరగాన కవిలేశ్వర రావు ముగడ దాలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేజ్యోతుల నెహ్రూ మణి దంపతుల ఆధ్వర్యంలో ఇర్రిపాకలో ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు







**ముఖ్య అతిధులుగా పాల్గొన్న కంబాల శ్రీనివాసరావు దంపతులు**

**200 మంది మహిళలకు బంగారు రూపులు, పట్టుచీరలు పంపిణీ చేసిన కంబాల దంపతులు**

**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఆగస్టు 28:**శ్రావణ శుక్రవారం, పౌర్ణమి సందర్భంగా జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలోని శివ కేశవుల క్షేత్రంలో ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు, టిడిపి పొలిటి బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతుల ఆధ్వర్యంలో ఇర్రిపాక మహిళలచే సామూహిక వరలక్ష్మీ వ్రతాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు పద్మావతి దేవి గంగారత్నం దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలిత కంబాల శ్రీనివాసరావు దంపతులకు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి, వేదమంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందించారు. శివ కేశవులను దర్శించుకుని అనంతరం వరలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, జ్యోతుల నెహ్రూ, కంబాల దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆధ్యాత్మికంగా విరాజిల్లుతున్న ఇర్రిపాక శివ కేశవుల ఆలయంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆహ్వాన మేరకు ఇర్రిపాక గ్రామంలో నిర్వహిస్తున్న సామూహిక వరలక్ష్మి వ్రతాలకు కుటుంబ సమేతంగా హాజరు కావడం జరిగిందన్నారు. శ్రావణ శుక్రవారం రోజు వ్రతాలు నిర్వహిస్తున్న మహిళలకు తన వంతుగా బంగారు రూపులు, పట్టుచీరలు ఉచితంగా అందించాలని సంకల్పించడం జరిగిందన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ, మహిళా మూర్తుల్లో హైందవ చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశంతో శ్రావణమాసంలో మహిళలకు పట్టు చీరలు బంగారు రూపులు, ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు, చాలా గొప్పవని, వాటిని ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. మన దేశం విశ్వగురువు అన్నారు. జగ్గంపేట, రాజానగరం, రంపచోడవరం మూడు నియోజకవర్గాల్లో నూతన, శిథిలావస్థ, ఆలయాల అభివృద్ధికి, విద్యా, వైద్య, ఆర్థిక పరంగా కోట్ల రూపాయలు, సొంత నిధులు ఖర్చు చేసి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కంబాల శ్రీనివాసరావు సేవలు మరువలేనివని, హిందూ ధర్మ పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇర్రి పాక శివ కేశవుల పుణ్యక్షేత్రం నిరంతరం ఆధ్యాత్మిక శోభతో ప్రకాశించాలని, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్షేత్రంలో సెప్టెంబర్ 4వ తేదీన అష్టలక్ష్మి గుడికి నా చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందని, 5వ తేదీ రామాలయం శంకుస్థాపనకు కంబాల శ్రీనివాసరావు చేతుల మీదుగా శంకుస్థాపన నిర్వహిస్తామని తెలియజేశారు. అనంతరం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించిన, 200 మంది మహిళలకు వరలక్ష్మి బంగారు రూపు, పట్టుచీర, పసుపు కుంకుమలను, జ్యోతుల నెహ్రూ మణి, కంబాల శ్రీనివాసరావు పద్మావతి దేవి గంగారత్నం దంపతులు పంపిణీ చేసారు..

## డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి గారి సమక్షంలో టీడీపీలోకి భారీ చేరికలు!

**ప్యాపిలి (ప్రజా జ్యోతి న్యూస్ ) ఆగస్టు 28** ప్యాపిలి డోన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ప్రజా మద్దతు మరింత పెరుగుతోంది. ప్యాపిలి మండల పరిధిలోని కల్చట్ల, పెద్ద పూజర్ల ,గ్రామానికి చెందిన సుమారు 30 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. డోన్ ఎమ్మెల్యే, మాజీ కేంద్ర మంత్రివర్యులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి గారి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఆయన స్వయంగా వీరందరికీ టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి గారు మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజా సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా సాగుతున్న తెలుగుదేశం పాలనను చూసి ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని తెలిపారు. డోన్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్తకు, కుటుంబా నికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గ్రామాల అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణమూర్తి టిడిపి సీనియర్ మండల నాయకులు గడ్డం అంకిరెడ్డి కమతం భాస్కర్ రెడ్డి కలచట్ల బత్తుల రమేష్ రెడ్డి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు టిడిపి రాష్ట్ర యువ నాయకులు చల్లా అనుదీప్ కుమార్ కలచట్ల ప్రసాద్ టిడిపి మైనారిటీ సెల్ ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అక్బర్ వలి ఐ టి డి పి మండల ప్రధాన కార్యదర్శి పగడాల రాజేష్ తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శి పచ్చ చంద్రశేఖర్ యాదవ్ కుళ్లాయి స్వామి గారు పార్టీలో చేరిన ముఖ్య నాయకుల పేర్లు వీ. సరస్వతి జయరామయ్య లక్ష్మయ్య పెద్ద నాగన్న నాగభూషణం ఓబులేసు రాజు రాముడు ఇనుమ రంగన్న ఓబులేసు ఓబులేసు నాగేంద్ర వడ్డే ఓబులేసు మల్లప్ప సుధాకర్ మిద్దె చిన్న ఆంజనేయ మద్దికేర సుధాకర్ లక్ష్మన్న రామంజనేయులు నారాయణస్వామి సుధాకర్ పెద్ద పూజర్ల నుంచి చేరిన కార్యకర్తలు పేర్లు మన్నెం నారాయణస్వామి జ.సుధాకర్ మిద్దగిరి కుమార్ పార్టీలో చేరిన కుటుంబాల సభ్యులు మాట్లాడుతూ... కోట్ల గారి నాయకత్వంపై, తెలుగుదేశం పార్టీ విధానాలపై నమ్మకంతోనే తాము టీడీపీలో చేరినట్లు స్పష్టం చేశారు.







# రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్ట్ ఉద్యోగుల ఉద్యమం ఉధృతం అవుతుంది





**ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జె ఏ సి కో ఛైర్మన్ టి జోగారావు**





**కూనవరం ఆగస్టు 28.ప్రజాజ్యోతి** ఈ రోజు కూనవరం మండలం కేంద్రంలో ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 8వ రోజు సమ్మె కార్యక్రమాన్ని కొనసాగించడం జరిగింది ఈ రోజు మండల కేంద్రంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు మానవహారం ఏర్పాటు చేసి తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే ప్రయత్నం చేశారు,కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు 100 శాతం గ్రాస్ సాలరీ ఇవ్వాలని, ట్రాన్స్ఫర్ అవకాశం కల్పించాలి, డ్యూటీలో మరణించిన ఉద్యోగికి 50 లక్షల ఎక్స్ గ్రాసియా ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం తమ సమస్యలపై స్పందించకుంటే ఉద్యమం ఉద్యమం తీవ్రతరం చేస్తామని అన్నారు,ఈ కార్యక్రమానికి ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం 3194 డివిజన్ అధ్యక్షులు, డి శ్రీనివాస్ మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు యన్ పవన్ కల్యాణ్ మద్దతు ప్రకటించారు ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కో ఛైర్మన్ టి జోగారావు , ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు తాటి రామకృష్ణ, ఎ.ప్రవీణ్,ఎస్ వెంకటేశ్వర్లు, యస్.బజారు, పి దేవి ప్రసన్న కుమారి, కె. రాజేశ్వరి, శాంతి ప్రియ, పి.మీనా సి హెచ్.ఝాన్సీ, సీత తదితరులు పాల్గొన్నారు

## ఏపీ గ్రీన్ సొసైటీ ఛైర్మన్‌గా నాగబాబు ప్రమాణ స్వీకారం- పాల్గొన్న మేడిశెట్టి బాబి

**--ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబును ఘన సత్కారం**
**--శుభాకాంక్షలు తెలిపిన జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ**



**కాకినాడ జిల్లా ఆగస్టు 28(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఆంధ్రప్రదేశ్ గ్రీన్ సొసైటీ కార్యనిర్వా హక కమిటీ ఛైర్మన్‌గా ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు బాధ్యతలు స్వీకరించి న సందర్భంగా జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి శుభా కాంక్షలు తెలిపారు.మంగళగిరి లోని అరణ్య భవన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మేడి శెట్టి బాబీ పుష్పగుచ్ఛం అంద జేసి నాగబాబుకు అభినందనలు తెలియజేశారు. నాగబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ గ్రీన్ సొసైటీ మరింత అభివృద్ధి సాధించి,పర్యావరణ పరిరక్షణ తో పాటు రాష్ట్రంలో పచ్చద నాన్ని పెంపొందించేందుకు విశేషంగా కృషి చేయాలని మేడిశెట్టి బాబీ ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాల ను మరింత విస్తృతంగా చేపట్టాలని కోరారు.ఏపీ గ్రీన్ సొసైటీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీక రించిన కొణిదెల నాగబాబుకు మేడిశెట్టి బాబీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆ యన నాయకత్వంలో సంస్థ పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

## మరమ్మతులు కారణంగా నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం కింతలి సబ్ స్టేషన్ లో 11 కేవీ దల్లవలస ఫీడర్ ఆర్.డి.ఎస్.ఎస్ పనులు లైన్ అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలు కొట్టుటకు ఇతర అత్యవసర మరమ్మత్తు పనుల చేయుటకు కొరకు నేడు శనివారం నాడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వర రావు , మండల విద్యుత్ శాఖ అధికారి సుధీర్ తెలిపారు. ఈ మేరకు సబ్ స్టేషన్ పరిధిలో గల దల్లవలస ధర్మపురం పిల్లలవలస ఎస్.జి. ఎన్ పేట ,గొర్లువానిపేట ,పెనుబర్తి అలమాజీపేట మొదలవలస సింగూరు బోడేపల్లి గ్రామాలకు అగ్రికల్చర్ సర్వీసెస్ కి విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని ఆయా గ్రామాల వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు.

# పిఠాపురంలో వితంతు ఆడపడుచులకు పవన్ కళ్యాణ్ 'రాఖీ' కానుక: ఘనంగా చీరల పంపిణీ!







**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం (ప్రజా జ్యోతి)** రక్షా బంధన్ పండుగను పురస్కరించుకుని పిఠాపురం నియోజకవ ర్గంలోని వితంతు ఆడపడుచులకు జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేకమైన కానుకను అందించారు. నియోజకవర్గ పరిధిలోని మహిళలందరినీ తన సొంత తోబుట్టువులుగా భావించే పవన్ కళ్యాణ్, పండుగ వేళ వారి ముఖాల్లో సంతోషాన్ని నింపేందుకు ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో 45 సంవత్స రాల లోపు వయసు గల వితంతు మహిళలను గుర్తించి, వారికి శుక్రవారం ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. పిఠాపురం జనసేన పార్టీ 'ఫైవ్ మాన్ కమిటీ' సభ్యులు ఓదూరి కిషోర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా, పండుగ వాతా వరణంలో జరిగింది.

**సొంత కుటుంబ సభ్యుల్లా చూసుకుంటారు: ఓదూరి కిషోర్**

ఈ సందర్భంగా జనసేన నేత ఓదురి కిషోర్ మాట్లాడుతూ... పిఠాపురం నియోజకవర్గ ప్రజల పట్ల పవన్ కళ్యాణ్‌కు ఉన్న ప్రేమాభిమానాలను కొనియాడారు. "నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరిని పవన్ కళ్యాణ్ తన సొంత కుటుంబ సభ్యుల్లా భావిస్తా రు. ముఖ్యంగా పండుగ పూట ఏ ఒక్క ఆడపడుచూ దిగులుగా ఉండకూడదని, వారి ముఖాల్లో ఆనందం చూడాలనే ఉద్దేశం తోనే ఈ రాఖీ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాం" అని ఆయన వివరించారు. భవిష్యత్తులోనూ నియోజకవర్గంలోని మహిళల సంక్షేమం కోసం జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుం టుందని స్పష్టం చేశారు. కష్టాల్లో ఉన్న తమకు ఒక అన్నగా, తమ్ముడిగా అండగా నిలుస్తూ, రాఖీ పండుగ వేళ ఇలాంటి అద్భుతమైన కానుకను పంపించిన పవన్ కళ్యాణ్‌కు నియోజక వర్గ ఆడపడుచులు భావోద్వేగంతో ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజే శారు. తమ జీవితాల్లో వెలుగులు నింపేందుకు శ్రమిస్తున్న తమ నాయకుడు పవన్ కళ్యాణ్ చల్లగా ఉండాలని వారు దీవించారు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గానికి చెందిన ఒక మహి ళ భావోద్వేగానికి లోనై, జనసేన ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు ఓదురి కిషోర్ కు రాఖీ కట్టి తన కృతజ్ఞతను చాటుకుంది. ఈ దృశ్యం అక్కడ ఉన్న వారందరినీ ఆకట్టుకుంది ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా రోడ్లు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు



**కాకినాడ రూరల్ (ప్రజా జ్యోతి)** కోట్లాది రూపాయలు ఖర్చు చేసి కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులు చేస్తుంటే మరోపక్క కొంతమంది స్థానికులు కనీస అవగాహన లేకుండా ఆ రోడ్లను ఎటువంటి అనుమతులు లేకుండా వారి స్వప్రయోజనాల కోసం ధ్వంసం చేసిన సంఘటన కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలో వెలుగు చూసింది. దీనిపై స్థానిక మాజీ ఎంపిటిసి పితాని వెంకటరాము శుక్రవారం కాకినాడ రూరల్ మండల అభివృద్ధి కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్ అధ్యక్షతన జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. కాకినాడ– కాకినాడ రూరల్ హద్దుగా ఉన్న మహాలక్ష్మి నగర్ ప్రధాన రహదారిని స్థానికులు ధ్వంసం చేసి ఎవరి అనుమతులు లేకుండా కుళాయి కనెక్షన్లు వేసుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. అదేవిధంగా ముందు సోమవారం మున్సిపల్ కమిషనర్ కు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీనిపై ఏ ఒక్క అధికారి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని జెసికి వివరించారు. దీనివల్ల ప్రభుత్వ ఆస్తులతో పాటు ప్రభుత్వ ఆదాయానికి కూడా తీవ్ర నష్టం ఏర్పడుతుందని వివరించారు. దీనిపై జాయింట్ కలెక్టర్ వెంటనే స్పందించి రోడ్లను ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ అధికారులను ఆదేశించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత






**నందవరం మండల కేంద్రంలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఆదోని ఆర్డీవో అరుణ దేవి**

**నందవరం,ఆగస్టు 28(ప్రజాజ్యోతి):**నియోజకవర్గ ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ఒక్క నెల--ఒక నియోజకవర్గం--నాలుగు పర్యటనలు' కార్య క్రమంలో భాగంగా శుక్రవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం లో నాల్గవ పర్యటన నిర్వహించారు.నందవరం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఆదోని రెవెన్యూ డివిజనల్ అధికారి అరుణ దేవి, ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. మండలం లోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలతో పాటు రెవెన్యూ, తాగునీరు, రహదా రులు, విద్యుత్, పారిశుధ్యం, గృహ వసతి, పింఛన్లు, ఇతర మౌలిక సదుపాయాలు మరియు స్థానిక ప్రజా సమస్యలకు సంబంధించిన అర్జీలను అధికారులకు అందజేశారు. ప్రజల నుంచి అందిన ప్రతి వినతిపత్రాన్ని పరిశీలించి, సంబంధిత సమస్యల అర్జీలను ఆయా శాఖలకు పంపించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అర్హత కలిగిన సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పదేపదే తిరగాల్సిన పరిస్థితి లేకుండా, అందిన వినతులపై బాధ్యతాయుతంగా స్పందించి, నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కామేశ్వర ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ మురళీకృష్ణ, బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన్న, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజా రఘువీర్, జిల్లా రిజిస్టర్ బజారి, తదితరులు పాల్గొన్నారు.

## స్టువర్టుపురం - కర్లపాలెంలో పోలీసుల అవగాహన

**బాపట్ల ఆగస్టు 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లాలో పోలీసులు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. స్టువర్టుపురం గ్రామాన్ని సందర్శించిన వేదుళ్లపల్లి ఎస్ఐ ఎం. వెంకటేశ్వర్లు ప్రజలతో మమేకమై స్థానిక సంస్థల ఎన్నికలు, గంజాయి నిర్మూలన, సైబర్ నేరాలు, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అదేవిధంగా కర్లపాలెం మండలం ఎన్‌హెచ్--216పై ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్ర వాహనదారు లు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. రహదారిపై అప్రమత్తంగా ప్రయాణిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలని పోలీసులు కోరారు.



## గృహ ప్రవేశానికి హాజరైన నాయకులు, ప్రముఖులు ....

**కౌతాళం, ఆగస్టు 28 ప్రజా జ్యోతి** మండలంలోని కుంటనహాల్ వైసిపి యువ నాయకుడు శివరాం యొక్క నూతన గృహప్రవేశం శుక్రవారం రోజున అంగరంగ వైభవంగా జరిగింది. ఈ గృహ ప్రవేశానికి రాజకీయ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు. శివరాం వచ్చిన అతిథులను స్వాగతం పలికి,శాలువా కప్పి పూల మాలతో సన్మానం చేశారు.



# నిత్యావసర ధరలు మండుతున్నా పట్టించుకోని కూటమి ప్రభుత్వం

**ఉల్లి ధరల పెరుగుదలతో సామాన్యుడి కంట కన్నీళ్లు**
**ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలం**
**వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి**

**కాకినాడ జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నా ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తోందని వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి విమర్శించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై ధరల పెరుగుదల తీవ్ర భారం మోపుతోందని, కూరగాయలు, పప్పులు, నూనెలు, బియ్యం,చక్కెర వంటి నిత్యావసర వస్తువులతో పాటు ప్రస్తుతం ఉల్లిపాయ ధరలు కూడా సామాన్యులకు అందనంతగా పెరుగుతున్నాయని ఆమె అన్నారు. "ఉల్లిపాయ కోస్తే వచ్చే కన్నీళ్లకంటే.. ఉల్లిపాయ ధర చూసి సామాన్యుడి కళ్లలో వచ్చే కన్నీళ్లే ఎక్కువగా ఉన్నాయి" అని వ్యాఖ్యానించారు. ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సిన సమయంలో ప్రచార ఆర్భాటానికే పరిమితమైందని ఇది చూస్తుంటే 'మీ మార్ట్' లకు ఆదాయాన్ని లాభాలను చేకూర్చే కుట్రలా కనిపిస్తుందని నాగమణి ఆరోపించారు. మార్కెట్‌లో ధరలు పెరుగుతున్నా అధికారులు, సంబంధిత శాఖలు సమర్థవంతంగా పర్యవేక్షణ చేయకపోవడం వల్ల వ్యాపారులు ఇష్టారాజ్యంగా ధరలు పెంచుతున్నారని అన్నారు. ఒకవైపు ఆదాయం పెరగక, మరోవైపు నిత్యావసరాల ధరలు పెరుగుతుండటంతో కుటుంబ బడ్జెట్‌ను ఎలా నిర్వహించాలో సామాన్య ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ముఖ్యంగా మహిళలపై ధరల పెరుగుదల ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ధరల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టి, అక్రమ నిల్వలు--కృత్రిమ కొరతకు అడ్డుకట్ట వేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ వినియోగదారులకు అందుబాటు ధరలో నిత్యావసర వస్తువులు లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జమ్మలమడక నాగమణి డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా రాజకీయ విమర్శలు, ప్రచార కార్యక్రమాలకే పరిమితమైతే రాబోయే రోజుల్లో ప్రజల ఆగ్రహాన్ని కూటమి ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు.



# హాస్టల్ భవనాలను తమకు అప్పజెప్పాలంటూ పాలిటెక్నిక్ విద్యార్థుల ధర్నా

**తుమ్మల లవకుమార్**
**ఏఐయస్ పి రాష్ట్ర అధ్యక్షులు**

**రాయచోటి, 28 ఆగస్టు ప్రజా జ్యోతి** రాయచోటిలో జిల్లా పోలీసు కార్యాలయానికి తాత్కాలికంగా స్వాధీనం చేసుకున్న తమ హాస్టల్ భవనాలను తిరిగి తమకు అప్పగించాలని రాయచోటి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు కళాశాల గేటు వద్ద శుక్రవారం ధర్నా చేశారు. అఖిలభారత స్టూడెంట్స్ పవర్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల లవకుమార్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది పాలిటెక్నిక్ విద్యార్థులు శుక్రవారం ఉదయం తరగతులు బహిష్కరించి కళాశాల గేటు వద్ద ప్లకార్డ్స్ ధరించి తమ హాస్టల్ చెప్పాలని నినాదాలు చేసి ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా లవకుమార్ మాట్లాడుతూ 2022 లో అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని ప్రకటించిన సందర్భంలో ఎస్పీ కార్యాలయం కోసం పాలిటెక్నిక్ విద్యార్థుల హాస్టల్ భవనాలను తాత్కాలికంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నదని అన్నారు. జిల్లా కేంద్రంలో రాయచోటి నుండి మదనపల్లి తరలిన తర్వాత ఎస్పీ ఆఫీసు జిల్లా కార్యాలయం అన్నీ కూడా మదనపల్లెకు తరలిపోయాయని ఇప్పుడైనా తమ హాస్టల్ భవనాలు తమకు అప్పజెప్పాలని విద్యార్థుల నినాదాలు చేశారు. రాయచోటి పట్టణం నందు గల పాలిటెక్నిక్ కళాశాలలో ప్రస్తుతం 250 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని వారికి హాస్టల్ వసతి లేదని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఆ కళాశాల హాస్టల్ భవనాలను హాస్టల్ భవనం నిర్మించిన తర్వాత పాలిటెక్నిక్ విద్యార్థులు వివిధ జిల్లాల నుండి వందలాదిమంది విద్యార్థులు ఆ కళాశాలలో చదువుకుంటూ వసతిగృహంలో ఉండేవారని భోజనం మరియు ఇతర మౌలిక సౌకర్యాలు ఆ విద్యార్థులకు ఉండేవని అన్నారు. అయితే హాస్టల్ భవనమును ఎస్పీ గారి కార్యాలయానికి ఇచ్చిన తర్వాత కళాశాల విద్యార్థులు పట్టణంలో ఉన్నటువంటి బిసి ఎస్సి హాస్టల్స్ లో ఉంటూ 6 కిలోమీటర్ల మేర బస్సులలో ఆటోలలో ప్రయాణం చేసి ఉదయం టిఫిన్ చేసి మధ్యాహ్నం తిరిగి హాస్టల్ కు వెళ్లి తిని రావడానికి వీలు లేక ఉదయం చేసిన భోజనాన్నే తీసుకొని వచ్చి మధ్యాహ్నం తిని తిరిగి మళ్ళీ హాస్టల్స్ కి వెళ్లే పరిస్థితి వారికి నెలకొని ఉందని వారు మండిపడ్డారు. అంతేకాకుండా ప్రభుత్వ హాస్టల్స్ లో సీట్లు దొరకక ప్రైవేట్ హాస్టల్స్ లో నాలుగు వేల నుండి 5వేల రూపాయల వరకు డబ్బులు కట్టి వారు ఉండాల్సినటువంటి పరిస్థితి నెలకొని ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్పీ కార్యాలయ నిర్వహణకు తాత్కాలికంగా ఇచ్చినటువంటి పాలిటెక్నికల్ కళాశాల విద్యార్థుల వసతృహ భవనమును తిరిగి ఆ కళాశాల విద్యార్థులకు అప్పజెప్పాలని తద్వారానే వివిధ జిల్లాల నుండి వచ్చి ఇక్కడ విద్యను అభ్యసించే పేద ,మధ్యతరగతి విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించిన వారు అవుతారని లేనిపక్షంలో విద్యార్థులకు అప్పజెప్పేవరకు అఖిల భారత విద్యార్థి పవర్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని రాష్ట్ర అధ్యక్షులు లవకుమార్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో 150 మంది పాలిటెక్నిక్ విద్యార్థులు మరియు ఏఐఎస్ పి జిల్లా నాయకులు పాల్గొన్నారు.




# శ్రావణ మాస శోభ ... భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**
మూడవ శుక్రవారం ,శ్రావణ పౌర్ణమి సందర్భంగా పొందూరు మండల కేంద్రంలో పలు ఆలయాల్లో శ్రావణ మాస శోభ నెలకొంది. దీంతో ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.

**సంతోషి మాత ఆలయంలో :**
శ్రావణ మాసాన్ని పురష్కరించుకుని మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ సంతోషిమాత ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వేకువజాము నుండే భక్తులు ఆలయ ప్రాంగణం చేరుకుని అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. కుంకుమ పూజలు నిర్వహించి ముత్తైదువులకు తాంబూలం సమర్పించారు.



**మహాలక్ష్మీ దేవి ఆలయంలో :**
అయ్యప్పస్వామి ఆలయంలో వెలసియున్న శ్రీ మహాలక్ష్మీ దేవి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి గిరిశర్మ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు ,అర్చనలు ,పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించారు. అనంతరం సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు చేశారు.

**కంచి కామాక్షి ఆలయంలో :**
శ్రావణ పౌర్ణమి ,మూడవ శుక్రవారం కావడంతో మహిళలు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు గన్నవరపు నాగేశ్వర శర్మ అమ్మవారికి విశేషంగా అభిషేకాలు , కుంకుమార్చనలు చేశారు. ఆలయంలో భక్తుల జయజయధ్వానాల మధ్య ఆ ప్రాంగణం అంతా ఓం శ్రీ మాత్రే నమః అనే నామ స్మరణతో మారుమ్రోగింది.

**శ్రీ కోదండ రామాలయంలో :**
మహిళలకు ఎంతో ప్రీతికరమైన మాసం శ్రావణ మాసం . మూడవ శుక్రవారం కావడంతో కోదండ రామాలయానికి భక్తులు పోటెత్తారు ఆలయ ప్రధాన అర్చకులు పొందూరు జగన్నాధ ఆచార్యులు అమ్మవారికి వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు చేశారు. కుంకుమ అర్చనలు ,లలితా పారాయణం తో ఆ ప్రాంగణం అంతా ఆధ్యాత్మికత నెలకొంది.





**సత్యసాయి మందిరంలో :**
సత్యసాయి సేవా సమితి మందిరంలో వరలక్ష్మీ అమ్మవారి వ్రతాన్ని ఘనంగా నిర్వయించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు.

## పాఠశాలల్లో ఐటీడీఏ బృందం తనిఖీ



**కుకునూరు,ప్రజా జ్యోతి, ఆగస్ట్ 28 :** మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు (జీపీఎస్), ఆశ్రమ,కేజీబీవీ కుకునూరు పాఠశాలలను,ఐటీడీఏ అధికారుల బృందం సందర్శించి పరిశీలించింది. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు,విద్యాబోధన,మౌలిక వసతులు,విద్యా ప్రమాణాలపై అధికారులు ఆరా తీశారు. విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన పాఠశాలల నిర్వహణ తీరును పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం కుకునూరులో నిర్వహిస్తున్న ఎస్ఎల్ఏఎస్ పరీక్షను ఐటీడీఏ డిప్యూటీ డీఈఓ రవి ప్రసన్నకుమార్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థుల హాజరు,పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అంచనా వేసేందుకు ఎస్ఎల్ఏఎస్ పరీక్షలు దోహదపడతాయని అధికారులు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు నిరంతరం బడి మానివేయటం పట్ల సీఎంఓ వివరాలు అడిగి తెలుసుకున్నారు పాఠశాలలో విద్యార్థులు హాజరు శాతం పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల మానేయటం పట్ల ఉపాధ్యాయుల ప్రత్యేక శ్రద్ధ చూపి హాజరు శాతం పెంచాలన్నారు. ఈ పర్యటనలో ఏఎంఓ శిరమయ్య,సీఎంఓ సున్నం శ్రీను,అసిస్టెంట్ ఏఎంఓ మోడియం రమణ,రాజేశ్వరి కుకునూరు మండల విద్యాశాఖాధికారి ధనలక్ష్మి,ఆశ్రమ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మంగమ్మ,రామసింగార స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు రామకృష్ణ ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

## వెంకటగిరి గ్రామం లో ఇంటింటికీ కొళాయి- హర్షం వ్యక్తం చేసిన ప్రజలు



**ఎమ్మిగనూరు, ఆగస్ట్ 28(ప్రజా జ్యోతి):** మండల పరిధిలో ని వెంకటగిరిలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ప్రత్యేక చొరవతో ఇంటింటికీ తాగునీటి కొళాయిల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే బీవీ ఆదేశాల మేరకు రూ. 5 లక్షలతో పనులు పూర్తి చేసినట్లు మాజీ సర్పంచ్ గుడిసె కేశన్న, టీడీపీ నాయకులు వీరప్పనాయుడు, బీసీసెల్ అధ్యక్షుడు కోట నరసింహులు యాదవ్ తెలిపారు. మిగిలిన ఇళ్లకు కూడా ఎమ్మెల్యే సహకారంతో కొళాయిలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో టిడిపి కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిరుత కనిపిస్తే ఈ నంబరుకు కాల్ చేయండి అటవిశాఖ




**ఆదోని, ఆగస్ట్ 28(ప్రజాజ్యోతి):** కౌతేకల్, సాంబ గల్లు, హాలిగేరి, కుప్పగల్ ప్రాం తాల్లో చిరుత సంచారం ఉన్నట్లు సమాచారం రావడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అటవీ శాఖ అధికారి పి. శ్యామల సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పర్యవేక్షణకు సిబ్బందితో గస్తీ అవసరమైన చోట్ల కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అటవీ ప్రాంతాలకు ఒంటరిగా పశువులను మేపేందుకు వెళ్లవద్దన్నారు. చిరుత కనిపిస్తే ఐఖీూ 9440810075, ఆదోని క్షేత్రాధికారి 9703554453కు సమాచారమివ్వాలన్నారు.

## జనసేన నేత మేడిశెట్టి బాబీకి రాఖీ కట్టిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

**--నియోజవర్గ ప్రజలకు ఎమ్మెల్యే సత్యప్రభ, మేడిశెట్టి బాబీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు..**




**కాకినాడ జిల్లా ఆగస్టు 28(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడి టీడీపీ కార్యాలయంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ..జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి,ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త మేడిశెట్టి బాబీకి రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ నియోజకవర్గ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# క్లాస్ వన్ కాంట్రాక్టర్ దిన్నెపాటి హరినాథ్ రెడ్డి ని టిడిపిలోకి ఆహ్వానించిన

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి ఆగస్టు,28(ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి మండలం లోనీ దిన్నెపాడు గ్రామం పర్వత రెడ్డి గారి పల్లెలో వైఎస్ఆర్సిపికి భారీ ఎదురుదెబ్బ తగిలింది. క్లాస్ 1 కాంట్రాక్టర్ దిన్నెపాడు హరినాథ్ రెడ్డి ని వైఎస్ఆర్సిపి వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పలు కుటుంబాలు వారు టిడిపి కండవాలు కప్పుకొని తెలుగుదేశం పార్టీ చేరారు. పార్టీలో చేరిన వారందరికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కండువాలు కప్పి సాధనంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాయచోటి నియో జకవర్గం లో తెలుగుదేశం పార్టీపై ప్రజలలో రోజురోజుకు విశ్వాసం పెరుగుతుందని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులైన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో టిడిపిలో చేరుతున్నారని తెలిపారు. హరినాథ్ రెడ్డి టిడిపిలో చేరడంతో రాయచోటి నియోజకవర్గం లో టిడిపికి పెరుగుతున్న ప్రజా మద్దతి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. టిడిపిలో చేరిన ప్రతి కార్యకర్తకు సాధనంగా ఆహ్వానం పలుకుతూ, వారికి పార్టీలో సముచిత గౌరవం కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. రాయచోటి నియోజకవర్గం లో అన్ని రంగాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మదన



మోహన్, రమేష్ రెడ్డి, రామ్ సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఉమా పతి రెడ్డి, దిన్నెపాడు మాజీ సర్పంచ్ బీసీ నాయకులు జయరాం, కాంట్రాక్టర్ టిడిపి నాయకులు పాపయ్య, ధర్మ రాజు, సిద్ధక వెంకట్రాం రెడ్డి, తదితరులు టిడిపి నాయకులతోపాటు, మండల నాయ కులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ 26 సంక్షేమ పథకాలు అమలు కోసం సామాజిక నిరసన కార్యక్రమం

**- కూటమి ప్రభుత్వానికి దళితుల అభివృద్ధి పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న 26 సంక్షేమ పథకాలను పునః ప్రారంభించండి**

**-హైకోర్టు న్యాయవాది బీసీ వి శివరామకృష్ణలి**





**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్:** ఆగస్టు 28: శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి: హిందూపురం పట్టణ కేంద్రం నందు ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర నాయకుడు యువ న్యాయవాది రవికుమార్ జై భీమ్ రావు భారత్ పార్టీ పెనుగొండ ఇన్చార్జ్ ఉటూకూరు నాగరాజు దళిత సమైక్య నాయకులు నారాయణ సమిష్టిగా ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ అనేక సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో దళితుల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం అమలు చేస్తున్న 26 సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని సామాజిక నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో శివరామకృష్ణ న్యాయవాది హైకోర్టు బహుజన చైతన్య వేదిక పాల్గొని కూటమి ప్రభుత్వం దళితుల సామాజిక ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వెంటనే ఎస్సీ కార్పొరేషన్ నిలుపుదల చేసిన 26 సంక్షేమ పథకాలు అమలు చేసి దళిత యువతను అభివృద్ధి బాటలో తీసుకెళ్లాలని కూటమి ప్రభుత్వం పై నమ్మకంతో ఓటు వేసిన దళితులకు కూటమి ప్రభుత్వం కృతజ్ఞత చూపాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా శివరామకృష్ణ పేర్కొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో సలహాదారు బీస్ గాని పల్లి రామాంజినప్ప సలహాదారుడు మునుమడుగు నరసింహులు రాయలసీమ ఉపాధ్యక్షుడు చల్లపల్లి ఈశ్వర్ కోనాపురం మారుతి బిస్లానిపల్లి హనుమం తప్ప, యువ నాయకుడు పెనుగొండ పవన్ తదితరులు పాల్గొన్నారు

# ఈఎస్ఐ హాస్పిటల్ లో సమస్యలను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలి : ఏఐటీయూసీ

## గుంతకల్లు పట్టణంలో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించే విధంగా డాక్టర్లను టెక్నీషియన్లను పెంచాలి

**గుంతకల్లు ఆగస్టు 28 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని రాజేంద్రనగర్ లో ఉన్న ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ డిస్పెన్సరీ (కార్మికుల ప్రభుత్వ భీమా డిస్పెన్సరీ )ని (ఈఎస్ఐ) హాస్పిటల్ లో ఉన్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని శుక్రవారం ఏఐటియుసి కార్మిక సంఘం గుంతకల్లు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హాస్పిటల్ లో ఉన్న సమస్యలపై పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ పట్టణ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ డిస్పెన్సరీ అనే ఆసుపత్రి కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంటుంది గుంతకల్లు పట్టణంలో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రిని పరిశీలించగా అక్కడ అనేక సమస్యలు నెలకొని ఉన్నాయి ప్రధానం గా అధికారులను కలిసి అక్కడి సమస్యలను తెలుసుకో వడం జరిగిందని, ఈఎస్ఐ ఆసుపత్రి యందు వచ్చిన రోగులకు గ్లూకోజు లు ఎక్కించాలన్న మంచా లు లేవు గదులు చాలా చిన్నవిగా ఉన్నాయి వెలుతురు సరిగా లేదు గుంతకల్లు పట్టణంలో దాదాపు పదివేల మంది పైబడి నెలకు కనీస వేతనం 21 వేల రూపాయలు ఆదాయం కలిగిన వారు ఉన్నారు. కానీ ఈఎస్ఐ ఆసుపత్రి నందు అధికారు లను సంప్రదించగా మా ఈఎస్ఐ ఆసుపత్రికి రోజువారిగా 50 మంది పైబడి వస్తూ ఉంటారు కేవలం అవుట్ పేషెంట్లకు మాత్రమే చూస్తున్నాం సీరియస్ కేసులను ఇతర ఈఎస్ఐ ఆసుపత్రులకు లేదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు రె ఫర్ చేస్తున్నాము అని సమాధానం చెప్పారు. ఇంత పెద్ద జనాభా కలిగిన గుంతకల్లు పట్టణంలో వేల మంది పైబడి ఈఎస్ఐ ఆదాయానికి లోబడి ఉన్న కార్మికుల సంఖ్య వేల ల్లో ఉన్నా రు వారందరినీ గుర్తించి వారికి ఈఎస్ఐ గుర్తింపు కార్డులు ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నది. పరిశ్రమలు ఫ్యాక్టరీలు ప్రైవేట్ సంస్థలు ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సో ర్సింగ్ కార్మి కులు ఇంకా చాలా మందికి ఈఎస్ఐ గుర్తింపు కార్డులు లేవు కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చొరవ చూపి గుంతకల్లు పట్టణంలో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రిలో ఇంకా మెరుగైన సేవలు అందించే విధంగా డాక్టర్లను టెక్నీషియన్లను పెంచి రెఫర్ చేయకుం డా సేవలు అందించాలని గుంతకల్లు ఏఐటి యు సి కార్మిక సంఘంగా డిమాండ్ చేయడమైనది. లేనిపక్షంలో దశలవారీగా ఉద్యమాలు చేస్తామని తెలియజేయడ మైనది. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి పట్టణ



అధ్యక్షులు కే ఈశ్వరయ్య, మున్సిపల్ యూనియన్ నాయకులు వాసు, చిన్న శేఖర్, లాలమ్మ ఏఐఎస్ఎఫ్ నాయకులు నందు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య ఈ టెక్నో స్కూల్ నందు ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు





**కంబదూరు ఆగస్టు 28:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిదిలోని నూతిమడుగు గ్రామంలో శ్రీ చైతన్య ఈ టెక్నో ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు శుక్రవారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మురళీమోహన్ మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి, రక్షాబంధన్ అన్నా ,చెల్లెల మధ్య ప్రేమకు ప్రతీకగా ఎల్లవేళలా నిలస్తుందన్నారు.శ్రావణమాసం అంటే పూజలు వ్రతాలే కాదని అన్నా, చెల్లెళ్లకు అక్కా,తమ్ముళ్లకు కూడా ఈ మాసం ఎంతో ప్రత్యేకమైనదని వివరించారు. అక్కా,చెల్లెళ్లకు తమ సోదరులకు రక్షణగా వారు ఎప్పుడూ సంతోషంగా క్షేమంగా ఉండాలని సోదరుల ఉజ్వల భవిష్యత్తును కోరుకుంటూ ఆకాంక్షిస్తూ రాఖీ కడతారని వివరించారు .ప్రతికూలత నుండి దురదృష్టం నుండి రక్షించడానికి ఈ రక్షాబంధన్ ముడిపడి ఉందని గుర్తు చేశారు. ఫలితంగా రక్షాబంధన్ ధరించిన వారి ఆలోచనలు సానుకూలంగా మనసు ప్రశాంతంగా ఉంటుందని రక్షాబంధన్ ఇప్పుడు రాఖీ రూపంలోకి వచ్చినప్పటికీ దాని ఉద్దేశం అన్నా,చెల్లెళ్ల బంధాన్ని బలంగా ఉంచుతుందని ప్రతి ఒక్కరు నమ్ముతారని ప్రిన్సిపల్ మురళీమోహన్ విద్యార్థులకు వివరించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమార్, సాకే కుమార్, కొమ్మే రాజశేఖర్, కో ఆర్డినేటర్ అంబికా ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు పై పొంచి ఉన్న ప్రమాదం



**పెద్దకడబూరు, ఆగస్ట్ 28(ప్రజా జ్యోతి):** మండల కేంద్రం పెద్దకడుబూరులో ని ఎస్సీ కాలనీ 5వ వార్డులో కల్వర్టు ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. కల్వర్టు కొంత భాగం దెబ్బతినడంతో రహదారిపై రాకపోకలు సాగించే ప్రజలు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గంలో నిత్యం విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, వాహనదారులు రాకపోకలు సాగిస్తుండటంతో ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరారు.

## మాజీ మంత్రి కాకాణికి........ ఎంపీపీ సుగుణ రాఖీ.



**ముత్తుకూరు ,ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర మాజీ మంత్రి, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాకాణిగోవర్ధన్ రెడ్డికి మండల ఎంపీపీ సుగుణ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ శుక్రవారం సోదర భావం చూపుతూ రాఖీ కట్టినారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సంతోషం చూపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మహిళలు , ప్రజాక్షేత్రంలో ఆడపడుచులకు అండగా ఉంటూ నిండు నూరేళ్లు జీవించాలని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా గణేష్ ఉత్సవ సమితి ఎస్పీ గారితో సమావేశం



**మదనపల్లి ఆగస్టు 28 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు అన్నమయ్య జిల్లా ఎస్పీ గారిని మర్యాదపూర్వకంగా కలిసి, రాబోయే గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ సహకారాన్ని కోరడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల గణేష్ ఉత్సవ సమితుల ఏర్పాట్లు, ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన అంశాలను ఎస్పీ గారికి వివరించడం జరిగింది. ఉత్సవాల సమయంలో భక్తులకు, మండపాల నిర్వాహకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కూన విజయ్ , ప్రధాన కార్యదర్శి చింతపర్తి మహేష్ , ప్రచార కార్యదర్శి లయన్.ఆంజనేయ రెడ్డి,లయన్ సాయినాథ రెడ్డి గారు.రాష్ట్ర కమిటీ సభ్యులు విటపు మురళీమోహన్ రెడ్డి మరియు సి. సుదర్శన్ రెడ్డి గారు పాల్గొన్నారు.

# భక్తి భావానికి ప్రతీకగా శివాలయం





**భూమిపూజ చేసిన మంత్రి మండిపల్లి**

**రామాపురం ఆగస్టు 28 ప్రజా జ్యోతి** రామాపురం మండలం మన్నేరువాండ్లపల్లెలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న శివాలయానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిభూమిపూజ నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామ ప్రజల చిరకాల ఆకాంక్షగా ఉన్న శివాలయం నిర్మాణం త్వరలో పూర్తై భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని ఆకాం క్షించారు.ప్రజా సంక్షేమంతో పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ఆలయ నిర్మాణానికి సహకరిస్తున్న గ్రామ స్థలను అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భాస్కర్ ఇంజనీరింగ్ కళాశాలలో నీట్ పరీక్షా కేంద్రం పరిశీలన





**రామాపురం ఆగస్టు 28 ప్రజా జ్యోతి** రామాపురం మండలంలోని భాస్కర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్ పరీక్షా కేంద్రాన్ని అన్నమయ్య జిల్లా డీఎస్పీ కృష్ణమోహన్ శుక్రవారం పరిశీలించారు. పరీక్షకు మొత్తం 100 మంది అభ్యర్థులు హాజరుకానున్న నేపథ్యంలో కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు, పరీక్ష నిర్వహణకు అవసరమైన సదుపాయాలను ఆయన పరిశీలించారు.పరీక్ష ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహిం చేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రాల భద్రత, లీకేజీకి అవకాశం లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.పరీక్షకు రెండు రోజుల ముందుగానే కేంద్రాన్ని పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై అధికారులు సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, లక్కిరెడ్డిపల్లి సీఐ కృష్ణంరాజు నాయక్, రామాపురం తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ సమాద్ ఖాన్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి

**సులువాయి, ముద్దటమాగి పాఠశాలలను తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారి--××**





**హోళగుంద, ఆగస్టు 28, ప్రజా జ్యోతి న్యూస్ -** హోళగుంద మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి--×× శుక్రవారం సందర్శించి పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల అభ్యసన స్థాయి, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, సులువాయి; జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సులువాయి; మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ముద్దటమాగి పాఠశాలలను సందర్శించారు. పాఠశాలల్లో విద్యా బోధన, విద్యార్థుల హాజరు, పాఠశాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు.అదేవిధంగా శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును, భోజనం నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. సులువాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ ఎల్ ఎ ఎస్ పరీక్షను కూడా పరిశీలించారు. పరీక్షలను నిబంధనల ప్రకారం సక్రమంగా నిర్వహించాలని, విద్యార్థుల అభ్యసన స్థాయిని మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, మధ్యాహ్న భోజన పథకం నాణ్యత, పాఠశాలల సమర్థవంతమైన నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ కొనసా గించాలని మండల విద్యాశాఖ అధికారి--×× తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

# బడి బయట పిల్లలకు 'ఓపెన్ స్కూల్'తో విద్యా బాట

**64 మంది విద్యార్థులకు 10వ తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలు**






**హోళగుంద, ఆగస్టు 28, ప్రజా జ్యోతి న్యూస్** -దవిద్యకు దూరమైన పిల్లలను తిరిగి విద్యా వ్యవస్థలోకి తీసుకురావడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ప్రత్యేక ప్రవేశాలు కల్పిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి - 2 కబీర్ సాబ్ తెలిపారు. ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం ప్రకారం 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎం వి ఫౌండేషన్ మండల కో-ఆర్డినేటర్ సేవా నాయక్ మాట్లాడుతూ.. బడి బయట ఉన్న పిల్లలు, వివిధ కారణాలతో మధ్యలో చదువు మానేసిన విద్యార్థులను గుర్తించి తిరిగి విద్యను కొనసాగించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎం వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి విద్యకు దూరమైన పిల్లలను గుర్తించి ఇప్పటివరకు 64 మంది విద్యార్థులకు ఓపెన్ స్కూల్ ద్వారా 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలు కల్పించినట్లు వెల్లడించారు. 10వ తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలకు అవకాశం. వయస్సు అర్హత కలిగి సాధారణ పాఠశాల విద్యను కొనసాగిం చలేకపోయిన విద్యార్థులు ఓపెన్ స్కూల్ ద్వారా నేరుగా 10వ తరగతి లేదా ఇంటర్మీడియట్‌లో చేరే అవకాశం ఉందని తెలిపారు. ఓపెన్ స్కూల్ ద్వారా పొందే సర్టిఫికెట్లకు సాధారణ విద్యా బోర్డు సర్టిఫికెట్లతో సమానమైన గుర్తింపు ఉంటుందని, ఉన్నత విద్యతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలకు కూడా అవి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, కాంటాక్ట్ తరగతులు విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు అందించడంతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో సలహా తరగతులు (కాంటాక్ట్ క్లాసులు) నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యకు దూరమైన ప్రతి చిన్నారిని గుర్తించి ఓపెన్ స్కూల్‌లో నమోదు చేయించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. అర్హులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వెంటనే సమీపంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులను లేదా మండల విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఫౌండేషన్ క్లస్టర్ ఆర్గనైజేషన్, డా. బి.ఆర్. అంబేద్కర్ యూత్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్యూఆర్ కోడ్ విధానాన్ని నిలిపివేయాలని రేషన్ డీలర్ల వినతిపత్రం



**తాళ్లపూడి, ఆగస్టు28, ప్రజాజ్యోతి న్యూస్** రేషన్ బస్తాలకు నూతనంగా ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానం వల్ల తీవ్ర పనిభారం, సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయని ఈ నిర్ణయాన్ని తక్షణమే నిలిపివేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ప్రతినిధులు రాష్ట్రవ్యాప్తంగా తాసిల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలు సమర్పించే కార్యక్రమాన్ని చేపట్టారు దీనిలో భాగంగా శుక్రవారం తాళ్లపూడి తాసిల్దార్ కార్యాలయంలో తాళ్లపూడి మండలానికి చెందిన డీలర్లు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం పలువురు డీలర్లు మాట్లాడుతూ సెప్టెంబర్ నుండి పంపిణీ చేసే 10% బ్రోకెన్ రైస్ బస్తాలకు క్యూఆర్ కోడ్ స్కాన్ తప్పనిసరి చేశారని మండల స్టాక్ పాయింట్ నుండి బస్తాలు దిగుమతి చేసుకునే సమయంలో ఒకసారి లబ్ధిదారులకు ఈ-పాస్ ద్వారా పంపిణీ చేసేటప్పుడు మరోసారి స్కాన్ చేయాల్సి రావడంతో సమయం వృధా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.చాలా మంది డీలర్ల వద్ద ఆండ్రాయిడ్ ఫోన్లు లేకపోవడం యాప్ డౌన్లోడ్ కాకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. మండల స్టాక్ పాయింట్లలో క్యూఆర్ విధానం అమలు చేయకుండా డీలర్లపైనే భారం మోపడం సరికాదన్నారు.ఇప్పటికే స్టాక్ పాయింట్లలో అవకతవకల వల్ల ప్రతి డీలర్ నెలకు 100 నుంచి 300 కిలోల వరకు నష్టపోతున్నారని, ప్రతి బస్తా 50 కిలోలుగా నిర్ధారిస్తూ స్కాన్ చేయించడం వల్ల ఆ నష్టాన్ని డీలర్లతోనే అధికారికంగా మాఫీ చేయించినట్లవుతుందని ఆరోపించారు. ఈ విధానాన్ని సమీక్షించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 29,796 మంది డీలర్ల కు న్యాయం చేయాలని కోరారు.

## కృష్ణబాబు విగ్రహావిష్కరణకు అభిమానులు తరలిరావాలి సిద్దా దుర్గాప్రసాద్



**తాళ్లపూడి, ఆగస్టు 28 , ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు ఫోర్త్ బ్రిడ్జ్ కూడలిలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెండ్యాల వెంకట కృష్ణారావు (కృష్ణబాబు) విగ్రహా విష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం 10 గంటలకు కృష్ణబాబు అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగానిర్వ హించనున్నట్లు తాళ్ల పూడి మండల టీడీపీ అధ్యక్షుడు సిద్దా దుర్గా ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొవ్వూ రు నియోజకవర్గ అభివృ ద్ధికి కృష్ణబాబు చేసిన సేవలు చిరస్మర ణీయమని, ఆయన సేవలకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రముఖ ప్రజా ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు.ప్రతి గ్రామం నుండి కృష్ణబాబు అభిమానులను తరలివచ్చేందుకు ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేశామని అభిమానులంతా పెద్ద ఎత్తున విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## జడ్పీ సమావేశంలో జగ్గంపేట ప్రజా సమస్యలపై జడ్పీటీసీ బిందుమాధవి గళం



**కాకినాడ జిల్లా ఆగస్టు 28 (ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** జగ్గంపేట మండలంలోని పలు ప్రజా సమస్యలు,రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి ఇబ్బందులు,విద్య,వైద్య రంగాల్లో నెలకొన్న అవసరాలను జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి రఘురామ్ ప్రస్తావించారు.మండలంలోని ప్రజలకు మౌలిక వసతులు రైతులకు సాగునీటి సౌకర్యాలు మెరుగుపరచడంతో పాటు విద్య,వైద్య రంగాల్లో అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.జగ్గంపేట మండలంలో పరిష్కారం కావాల్సిన పలు సమస్యలను వివరించిన బిందుమాధవి రఘురామ్,వాటిపై తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.అనంతరం ఆయా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు సమర్పించి,మండల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,